పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 92 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 03-7-2026 పేజీలు 12 వెల 5/-

# సవాలు చేసుడే కాదు.. కట్టుబడాలి

## తెలంగాణ భవన్‌కు వెళ్తానని అంటే.. వెళ్లాల్సింది

**గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతలు వచ్చేదాకా వేచి ఉండాల్సింది**

**బీఆర్ఎస్‌ను ఇరకాటంలో పెట్టే అవకాశం వదులుకున్నారు**

**ప్రతిపక్షం వద్ద అంశాలే లేవు**

**కొత్త సమస్యలు సృష్టించొద్దు**

**మూసీ తొలిదశ పూర్తి చేశాకే ఎన్నికలకు: మంత్రులతో సీఎం**



**హైదరాబాద్, జూలై 2 మీడియా టుడే**
'సవాలు చేస్తే కట్టుబడండి. తెలంగాణ భవన్‌కు వస్తానని సవాలు విసిరి ఎందుకెళ్లలేదు? అక్కడికి వెళ్లకుండా సీఎల్పీలోనే ఎందుకున్నారు?" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక మంత్రిని ప్రశ్నించినట్టు సమాచారం. "మనం బహిరంగ చర్చలేవైనా ప్రెస్ క్లబ్ వేదికగా చేయాలని నిర్ణయం తీసుకున్నాం. కానీ కొందరు మంత్రులు గన్‌పార్క్‌కు వెళ్లారు. అక్కడ రెండు గంటల పాటు ఉన్నా.. ఆ తర్వాత వెళ్లిపోయారు. బీఆర్ఎస్ నేతలు వచ్చేదాకా వేచి ఉండాల్సింది. బహిరంగంగా చర్చించి, వాస్తవాలు చెప్పి... ప్రతిపక్షాన్ని ఆత్మరక్షణలోకి నెట్టేసే అవకాశాన్ని వదులుకున్నారు. అసలు ప్రతిపక్ష పార్టీల వద్ద లేవనెత్తేందుకు, చర్చించేందుకు సరైన అంశాలే లేవు. వాళ్లకు మీరే పని కల్పించొద్దు" అని చురకలంటించినట్టు తెలిసింది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలోనూ, దానికన్నా ముందు జరిగిన తేనేటి విందు సందర్భంగా ఈ చర్చ జరిగినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది. గురుకులాల టెండర్ల వ్యవహారంలో అవినీతి జరగనప్పటికీ.. జరిగినట్లుగా బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టే అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకోలేకపోయారని సీఎం వ్యాఖ్యానించినట్టు ఆ వర్గాలు తెలిపాయి. "రాష్ట్రంలో అధికారంలోకి రాగానే 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. విద్య, వైద్యరంగాల్లో పలు సంస్కరణలు తెచ్చాం. పేద వర్గాలందరూ తినేలా సన్న బియ్యం ఇస్తున్నాం. రికార్డుస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేశాం. రుణమాఫీ చేశాం. గృహజ్యోతి, ఉచిత బస్సు వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆర్థికంగా ప్రతికూలతలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం, ప్రజల్లోకి వెళ్లడానికి ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేశాం. అసలు ఆడేందుకు మైదానమే లేకుండా కట్టడి చేశాం. ఇటువంటి సమయంలో కొత్త సవాళ్లు విసరడం ద్వారా సమస్యలు సృషించొద్దు" అని సీఎం సూచించినట్టు సమాచారం. అలాగే.. మూసీ పునరుజ్జీవన పథకం తొలి దశ 2027 డిసెంబరుకల్లా పూర్తిచేసి, ఆ తర్వాతే శాసనసభ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనికోసం మంత్రులంతా తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. రానున్న ఎన్నికల నినాదంలో మూసీ తొలిదశ పూర్తి కూడా ప్రచారవ్యూహంగా ఉండాలని గుర్తు చేశారు. కాగా.. క్యాబినెట్ భేటీకి ఒక మహిళా మంత్రి గైర్హాజరయ్యారు. కాలు బెణకడం వల్లే హాజరుకాలేదని ఆమె ప్రకటించినప్పటికీ.. ఇటీవలే ప్రకటించిన యాదాద్రి ఆలయ పాలకమండలి విషయంలో ఆమె నారాజ్‌గా ఉన్నారని సమాచారం. పాలకమండలి ప్రకటించేముందు కనీస సమాచారం తనకు ఇవ్వలేదంటూ ఆమె తన సన్నిహితుల వద్ద వాపోయారని తెలుస్తోంది. పాలకమండలి నిర్ణయం సీఎం స్థాయి వ్యవహారమేనని.. అయితే గౌరవప్రదంగా ఒక మాటగా సమాచారం ఇచ్చి ఉంటే బాగుండేదని ఆమె సన్నిహితుల వద్ద అన్నట్లు తెలిసింది.

# వీబీ జీ రామ్‌జీకి ఆమోదం

**కానీ.. రాష్ట్ర హక్కుల పరిరక్షణకు న్యాయ పోరాటం**

**కేంద్రం ఒంటెత్తు పోకడతో దీనిని తీసుకొచ్చింది**

**గత్యంతరం లేక, కూలీలకు ఉపాధి కల్పించే యోచనతో**

**రాష్ట్రంలోనూ వీబీ జీరామ్‌జీ అమలుకు నోటిఫికేషన్**

**టీచర్లు, లెక్చరర్లు, సిబ్బందికి మధ్యాహ్న భోజనం, అల్పాహారం**

**టిమ్స్, వరంగల్ ఆస్పత్రులకు 6,278 పోస్టుల మంజూరు**

**సీఎం రేవంత్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో నిర్ణయం**




**హైదరాబాద్, జూలై 2 మీడియా టుడే**
యూపీఏ ప్రభుత్వం అప్పట్లో ప్రవేశపెట్టిన 'మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం' స్థానంలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్(వీబీజీ-రామ్‌జీ)' పథకంపై సుప్రీం కోర్టు తలుపు తట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 1 నుంచి అమల్లోకి తెచ్చిన ఈ పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేయడానికి నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయిస్తూనే.. న్యాయపరంగా పోరాడాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.సాయంత్రం 4 గంటల నుంచి సుదీర్ఘంగా సాగిన క్యాబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం.. క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి మంత్రులు పొంగులేటి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్.. మీడియాకు వెల్లడించారు. గతంలో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం కూలీలకు ఉపాధి భద్రత కల్పించాలన్న ఉద్దేశంతో, అన్ని రాష్ట్రాలూ ఆమోదించేలా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే.. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు, పేదవాళ్లు, కూలీల అభిప్రాయాలకు భిన్నంగా ఆ పథకం పేరును 'వీబీజీ-రామ్‌జీ'గా మార్చి.. ఎవరెన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా ఒంటెత్తు పోకడతో ఈ నెల 1 నుంచి అమలు చేస్తోందన్నారు. పేదల హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన ఈ పథకాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రప్రభుత్వం ఈ ఏడాది జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించిందని.. 'ఉపాధి హామీ' పథకంలో మార్పులు చేయొద్దని కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. అయినప్పటికీ.. ఒక్క లైను, ఫుల్ స్టాప్, ఒక్క కామా కూడా మార్చకుండా కేంద్రం 'వీబీజీ-రామ్‌జీ' పథకాన్ని అమల్లోకి తెచ్చిందని ధ్వజమెత్తారు. ఈ చట్టంలో పొందుపర్చిన నిబంధనలపై మంత్రివర్గం నిరసన తెలిపిందని.. దీనిపై అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన ఒక క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

# 2, 3 నెలల తర్వాతే పెట్రో ధరల తగ్గింపు

**అదీ ముడిచమురు ధరలు ఇదే స్థాయిలో కొనసాగితేనే..**

**కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి**



**న్యూఢిల్లీ, జూలై 2: మీడియా టుడే**
అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించే పరిస్థితి లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి స్పష్టం చేశారు. కనీసం మరో 2, 3 నెలల పాటు ముడిచమురు ధరలు ఇదేస్థాయిలో కొనసాగితేనే ధరల తగ్గింపుపై పునఃసమీక్షించే అవకాశం ఉందన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం భారత రిఫైనరీలు రెండు నెలల క్రితం అధిక ధరలకు కొనుగోలు చేసిన చమురునే శుద్ధి చేస్తున్నాయని చెప్పారు. "తగ్గిన ప్రస్తుత ముడిచమురు ధరలు మరో 2, 3 నెలలు ఇలాగే కొనసాగితే అప్పుడు పరిస్థితిని సమీక్షిస్తాం. అయితే ధరలు తగ్గుతాయని ఇప్పుడే చెప్పడం ఊహాజనితమే అవుతుంది" అని మంత్రి అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు భారీగా పెరిగినప్పటికీ, దేశీయ ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని ప్రజలపై వేయలేదని తెలిపారు. దీంతో అవి జూన్ నెలాఖరు నాటికి రూ. 74,781 కోట్ల మేరకు నష్టపోయాయని వెల్లడించారు. ఈ సంక్షోభ సమయంలో పెట్రోల్ ధరలు అభివృద్ధి చెందిన దేశాల్లో 20శాతం, భారత పొరుగు దేశాల్లో 35శాతం వరకు పెరిగితే.. భారత్‌లో 5.58శాతం మాత్రమే పెరిగాయని ఆయన తెలిపారు.

# చందాదారులకు ఈపీఎఫ్‌వో శుభవార్త!

**నెలవారీ చందాను నిర్ణయించుకొనే చాన్స్**

**న్యూఢిల్లీ, జూలై 2: మీడియా టుడే** ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) చందాదారులకు శుభవార్త. దాదాపు 8కోట్ల మంది సభ్యుల కోసం పీఎఫ్ నిబంధనలను సమూలంగా మారుస్తూ ఈపీఎ?ఫవో కీలక ప్రకటన విడుదల చేసింది. ఉద్యోగులకు తమ జీతం నుంచి ఎంత మొత్తాన్ని పీఎఫ్ కింద దాచుకోవాలో నిర్ణయించుకొనే స్వేచ్ఛను కల్పించింది. ప్రస్తుతం నెలకు రూ.15 వేలుగా ఉన్న చట్టబద్ధమైన వేతన పరిమితి వరకు 12శాతం వాటా చెల్లించడం తప్పనిసరి. అంటే ఇప్పటి వరకూ పీఎఫ్ కింద గరిష్ఠంగా రూ.1,800 కట్ అవుతోంది. ఒకవేళ ఉద్యోగి జీతం రూ. లక్ష ఉన్నా ఈ మొత్తం కచ్చితంగా కట్టాల్సిందే. వారు పనిచేసే సంస్థ కూడా అంతే మొత్తం తన వాటా కింద చెల్లిస్తోంది. తాజాగా అమల్లోకి వచ్చిన ఉద్యోగ భవిష్య నిధి పథకం-2026 ప్రకారం.. పదవీ విరమణ నిధిని మరింత పెంచుకోవాలనుకొనే వారు ఇంతకంటే ఎక్కువ మొత్తాన్ని పీఎ?ఫలో జమ చేసుకొనే అవకాశం కల్పించారు.

# అమరావతిని ఆపలేరు

**అది ఎవరి తరమూ కాదు**

**గొడ్డలి పార్టీది రోజుకో మాట: చంద్రబాబు**

**అసెంబ్లీ సాక్షిగా అమరావతికి నాడు మద్దతు**

**అధికారంలోకి వచ్చి మూడు రాజధానులన్నారు**

**ఇప్పుడు మావిగన్ పాటపాడుతున్నారు**

**వీబీ-జీరామ్‌జీ పథకంతో.. గ్రామాల రూపురేఖలు మారుస్తాం!**

**రూ.11,700 కోట్లతో ఉపాధి పనులు**

**రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్‌గా సీమ**

**ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరిక**

**తిరుపతి జిల్లా ముక్కావారిపల్లె వద్ద వీబీ-జీ రామ్‌జీ స్కీంకు శ్రీకారం**

**కేంద్ర మంత్రి చౌహాన్, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రారంభించిన చంద్రబాబు**



**తిరుపతి/రైల్వేకోడూరు, జూలై 2 మీడియా టుడే**
రాజధాని అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. రాజధానిలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని.. అయితే గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతూ అభివృద్ధికి అడ్డు తగులుతోందని ధ్వజమెత్తారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా అమరావతికి అనుకూలంగా మాట్లాడిన జగన్.. అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులని మాట మార్చారని.. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారని మండిపడ్డారు. 'వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్).. వీబీ-జీరామ్‌జీ' పథకంతో రాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు మారుస్తామన్నారు. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం ముక్కావారిపల్లె వద్ద ఈ పథకాన్ని కేంద్ర వ్యవసాయం-రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలసి సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. కొత్త ఉపాధి పథకం కింద కేంద్రం నుంచి రూ.7700 కోట్లు, రాష్ట్రం వాటా కింద మరో రూ.4 వేల కోట్లతో పనులు చేపడతామన్నారు. 125 రోజుల పనిదినాలతో గ్రామాల అభివృద్ధికి అవసరమైన ఏ పనులైనా చేపట్టేందుకు అవకాశముందని.. రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు.. ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారముందని తెలిపారు. దీనిని రాష్ట్రం సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుంటుందన్నారు. 'రియల్ టైమ్ మానిటరింగ్, జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తి పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తాం. కేంద్ర పథకాలన్నిటినీ నిర్వీర్యం చేసిన జగన్.. దొంగ లెక్కలు చూపి నిధులు మళ్లించేశారు. ఇక అలా జరగదు. ఇంటింటికీ తాగునీటి కొళాయినిచ్చే జలజీవన్ మిషన్ పథకాన్ని కూడా నిర్వీర్యం చేస్తే మేం రూ.28 వేల కోట్లతో మళ్లీ ప్రారంభించాం' అని గుర్తుచేశారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ఆ ఘనత పవన్‌దే..**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తాం. 2024 ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించిన ఘనత పవన్ కల్యాణ్‌కే దక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో 48 రకాల పనులు 4500 చేపట్టి పూర్తి చేయించాం. 7 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.007 లక్షల పంటకుంటలు నిర్మించాం. గిరిజన ప్రాంతాల్లో 1376 కిలోమీటర్ల రోడ్లు వేసి వారి జీవితాల్లో పవన్ ఆనందం నింపారు. 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టాం. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పనిదినాలు సృష్టించి.. రూ.15,695 కోట్లు ఖర్చు చేశాం. ఈ ఏడాది మరో 10 వేల కిమీ గ్రావెల్ రోడ్లు, 1500 కిమీ బీటీ రోడ్లు, 500 కిమీ మ్యాజిక్ డ్రెయిన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాం. పొలాలకు రోడ్లు వేసే బాధ్యతా ప్రభుత్వం తీసుకుంటోంది.

**పుష్కరాల్లోపే పోలవరం జాతికి అంకితం..**

రాయలసీమను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం. హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. దానికోసం ఈ ఏడాది రూ.40 వేల కోట్ల కేంద్ర నిధులు, రూ.60 వేల కోట్ల ప్రైవేటు నిధులు.. మొత్తం లక్ష కోట్లు పెట్టుబడిగా పెడతాం. ఈ హబ్‌కు త్వరలో మదనపల్లెలో శంకుస్థాపన చేస్తాం. సీమ తలరాతను మార్చేది ఎన్డీయే ప్రభుత్వమే. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు వస్తున్నాయి. ఆలోపే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. కేంద్ర సహకారంతో విశాఖలో స్టీల్ ప్లాంట్‌ను నిలబెట్టుకున్నాం. విశాఖ రైల్వే జోన్ కూడా సాధించుకున్నాం. ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. పుట్టపర్తిలో ఐదో తరం ఫైటర్ జెట్ తయారవుతోంది. సత్యవేడులో హీరో మోటర్ సైకిళ్ళ తయారీ యూనిట్ నడుస్తోంది. బుధవారమే గ్లోబల్ పార్ట్స్ 2.0 ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశాను. ఇప్పుడు తిరుపతి జిల్లాకు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటర్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి, అభివృద్ధికి కేంద్రం సహకరిస్తోంది. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ప్రజలు సహకరించాలి.

# భారత్-జపాన్ ఏఐ బంధం

**ఆర్థిక, రక్షణ రంగాల్లో సంయుక్త కృషి**

**16వ శిఖరాగ్ర సదస్సులో నిర్ణయం**

**తొలిసారిగా రక్షణ భాగస్వామ్య డీల్**

**రూ.5.92 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాం: ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, జూలై 2: మీడియా టుడే**
భారత్-జపాన్ ద్వైపాక్షిక బంధంలో కొత్త అధ్యాయం మొదలైంది. నేడు ప్రపంచాన్ని శాశిస్తున్న కృత్రిమ మేధ(ఏఐ)పై కలసి కృషి చేయాలని నిర్ణయించాయి.భారత్ సాఫ్ట్‌వేర్, ఏఐ నైపుణ్యాలకు, జపాన్ తయారీ సామర్థ్యాలు తోడై ఫలితాలు సాధించాలన్న అవగాహన కుదిరింది. అంతేకాదు, ఆర్థిక, రక్షణ, ఇంధనం సహా పలు కీలక రంగాల్లో విస్తృత సహకారానికి రెండు దేశాలు అంగీకారానికి వచ్చాయి. భారత్‌లో జపాన్ కంపెనీలు మరిన్ని పెట్టుబడులు పెట్టనున్నాయి. సెమీకండక్టర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, కీలక ఖనిజాలు, వ్యూహాత్మక తయారీకి సంబంధించి సరఫరా వ్యవస్థల బలోపేతానికి కలసి పనిచేయాలని రెండు దేశాలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించిన సహకార, అవగాహ న ఒప్పందాలు ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి సమక్షంలో కుదిరాయి. గురువారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో నిర్వహించిన భారత్-జపాన్ 16వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జపాన్ ప్రధాని తకాయిచితో కలసి ప్రధాని మోదీ మీడియాకు వివరాలు వెల్లడించారు. "నేటి అనిశ్చిత పరిస్థితుల్లో ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యాన్ని భారత్, జపాన్ పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్థిక భద్రతకు సంబంధించి సంయక్త కార్యాచరణను సిద్ధం చేశాం"అని ప్రధాని ప్రకటించారు. గడిచిన ఏడాది కాలంలో భారత్-జపాన్ మధ్య కుదిరిన 100కు పైగా ఒప్పందాలతో 10 బిలియన్ డాలర్ల (రూ.95వేల కోట్లు) జపాన్ పెట్టుబడులు భారత్‌కు రానున్నట్టు ప్రకటించారు. వచ్చే పదేళ్లలో 10 ట్రిలియన్ జపాన్ యెన్‌ల పెట్టుబడులను (రూ.5.92 లక్షల కోట్లు సుమారు) ఆకర్షించడమే తమ లక్ష్యంగా పేర్కొన్నారు. ఇదే కాలంలో భారత్‌లో కార్యకలాపాలు అందించే జపాన్ కంపెనీలను రెట్టింపు చేస్తామన్నారు. సాంస్కృతిక విలువల నుంచి ఆధునిక సాంకేతికతల వరకు భారత్ జపాన్ మధ్య ఎన్నో సారూప్యతలు ఉన్నట్టు చెప్పారు. కాగా, భారత్-జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 75 ఏళ్ల అవుతున్న సందర్భంగా.. సంయుక్త కార్యక్రమాలు నిర్వహించాలని రెండు దేశాలు నిర్ణయించాయి.

# విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధే 'ఆరోగ్య పాఠశాల "లక్ష్యం "

**- జిల్లా కలెక్టర్ రాజర్షిషా - ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి**

**- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 02**
జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత, వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. గురువారం బజార్హత్నూర్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల లో నిర్వహించిన మూడవ విడత ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, విద్యార్థులు ఆరోగ్య పాఠశాల లోని అంశాలపై పాటలు, నృత్యం, నాటిక రూపంలో అవగాహన కల్పించారు. సంబంధిత అధికారులు ఆరోగ్య పాఠశాల లోని ఆరు అంశాలపైన వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల నివారణ, కాలానుగుణ వ్యాధుల నివారణ, వ్యక్తిత్వ వికాసం పై వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత, వ్యక్తిత్వ వికాసమే లక్ష్యంగా 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. గత రెండేళ్లుగా జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని, దీనికిగాను గతంలో జిల్లాకు అవార్డు లభించిందని గుర్తుచేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల రక్షణకై 'పాక్సో చట్టం'పై ప్రత్యేక అవగాహన కల్పించడంతో పాటు, 'పాక్సో క్యాలెండర్' ను విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే రకరకాల సమస్యలను నిర్భయంగా, గోప్యంగా చెప్పుకునేందుకు పాఠశాలల్లో 'ఫిర్యాదుల పెట్టెలను' ఏర్పాటు చేస్తున్నామని, వీటిని ప్రతి నెల ఒకటో తేదీన ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో తెరిచి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు.( గామీణ ప్రాంతాల్లో బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా తమ సొంత ఖర్చులతో ఇంట్లోనే మరుగుదొడ్లు నిర్మించుకుని వాడాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విద్యార్థుల్లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంచేందుకు దేశ ప్రముఖుల జీవిత చరిత్రలను ఇంగ్లీష్ పీరియడ్లలో విద్యార్థుల చేత చదివించాలని, అలాగే 'ఖాన్ అకాడమీ' ద్వారా గణితం, సైన్స్ సబ్జెక్టులపై పట్టు సాధించాలని సూచించారు. ఈసారి జిల్లా నుండి ట్రిపుల్ ఐటీ బాసరాకు రికార్డు స్థాయిలో 67 మంది విద్యార్థులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బోథ్ శాసన సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు చదువుతో పాటు మంచి ఆరోగ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లో అడ్మిషన్ల డిమాండ్ ఎంతో పెరుగుతోందని, జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య పాఠశాల, విద్యా క్యాలెండర్ మరెక్కడా లేదని, వారి సమర్థవంతమైన పనితీరు వల్ల అదిలాబాద్ జిల్లాకు జాతీయ స్థాయిలో పలు అవార్డులు దక్కాయని కొనియాడారు. తల్లిదండ్రులు పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలన్నారు. పాఠశాలల అభివృద్ధిలో భాగంగా మోడల్ స్కూల్ ఆవరణలో సీసీ రోడ్డు, బోర్‌వెల్ సదుపాయాన్ని త్వరలోనే కల్పిస్తామన్నారు. అలాగే గతంలో ఇబ్బంది పడిన కొత్తపల్లి గ్రామానికి సుమారు రూ. 1 కోటి నిధులతో బ్రిడ్జిని మంజూరు చేయించామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, అన్ని కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో సొంతంగా మంచినీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థుల పట్ల జిల్లా కలెక్టర్ చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ బలోపేతానికి కృషి చేస్తున్నారని, ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని వెల్లడించారు. విద్యార్థులు వ్యసనాలు, చెడు అలవాట్ల జోలికి వెళ్లకుండా చదువు పట్ల శ్రద్ధ వహించి, ఉన్నతంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఫాక్సో చట్టం-2012 క్యాలెండర్ ను కలెక్టర్, ఎమ్మెల్యే, చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం పోషకాహార తోటను ప్రారంభించి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, ఎంఆర్వో శ్యామ్ సుందర్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఏంఈఓ రాంకిషన్, అకడమిక్ కో ఆర్డినేటర్లు లక్ష్మణ్, అజయ్, స్థానిక సర్పంచ్ సాయన్న, ప్రిన్సిపాల్ సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ - ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**

**జగిత్యాలమీడియా టుడే -జూలై 2**
జగిత్యాల జిల్లా మెట్పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్‌తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూహెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణంతో పాటు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, ప్రహరీ, రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. అనంతరం మెట్పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ూ×=) నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని, అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకుసహాయ సహకారాలు కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రి యలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మెట్ పెల్లి, కోరుట్ల ఆర్డీఓలు నరసిం హారావు, జీవాకర్ రెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సుజాత, తహసీ ల్దార్లు, మున్సిపల్ కమిష నర్లు, వైద్యశాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ నెలకొల్పండి

**డిఆర్డిఓ నాగ పద్మజ మాట్లాడుతూ**



**మీడియా టుడే న్యూస్, గీసుకొండ జూలై 02**
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రగతి మండల సమైక్య కార్యాలయంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ పై మండల సమైక్య అధ్యక్షురాలు రాధిక అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఓ నాగ పద్మజ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో సెర్ప్ ప్రాజెక్టు ద్వారా మహిళల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆహార అనుబంధ సంస్థల నెలకొల్పడం ద్వారా ఆరోగ్యము ఆదాయము మహిళలకు సమకూర్చుకునే అవకాశం ఉందని ఇట్టి పరిశ్రమలు నెలకొల్పే వారికి ప్రభుత్వం నుండి 35% సబ్సిడీ అందుతుందని, ముందుకు వచ్చిన వారికి డి పి ఆర్ తయారు చేయడం , ఉద్యమాధర్ సర్టిఫికెట్,ఫుడ్ ప్రాసెసింగ్ సర్టిఫికెట్స్,ట్రేడ్ లైసెన్స్ ,లాంటి సేవలు ప్రాజెక్టు సిబ్బంది ద్వారా అందించడం జరుగుతుందని, సంబంధిత రుణాల కోసం బ్యాంకులకు రెఫర్ చేయడం జరుగుతుందని, వివిధ శాఖల సమన్వయంతో మార్కెటింగ్ సౌకర్యాలను కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాలను అందిస్తూ మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని, కావున ఇట్టి అవకాశాన్ని మండలంలోని మహిళలు పెద్ద సంఖ్యలో ఉపయోగించుకోవడానికి ముందుకు రావాల్సిందిగా డి ఆర్ డి ఓ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆర్డీవో అశోక్ మాట్లాడుతూ సిబిల్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలని, బ్యాంకు లావాదేవీలు ఓవర్ డ్యూ ఎన్ పి ఏ ఉంటే సిబిల్ స్కోర్ పడిపోతుందని అట్టివారికి రుణ సౌకర్యాలు అందించడం సాధ్యం కాదని,అన్ని సందర్భాలలో బ్యాంకు ద్వారా రుణాన్ని మంజూరు చేయడానికి యూనియన్ బ్యాంక్ ఎప్పుడు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ..ఆహార అనుబంధ పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా వేగంగా సబ్సిడీ రుణాలు అందడమే కాకుండా, మార్కెటింగ్ వేగంగా చేసుకోవడం జరుగుతుందని, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా రకరకాల ఆహార అనుబంధ ఉత్పత్తుల కార్యక్రమాలను చేపట్టుకునే అవకాశం చాలా ఉందని, ప్రతి గ్రామ సంఘం నుండి ప్రతి క్లస్టర్ నుండి ఈ ఆర్థిక సంవత్సరం గాను మండలంలో 75 యూనిట్లను ఎస్టాబ్లిషు చేయడానికి వివోఏ లు,గ్రామ సంఘం ప్రతినిధులు,సిసిలు నిబద్ధతుతో పని చేయాల్సిందిగా,సబ్సిడీ రుణాల కోసం ఎటువంటి రుసుములను ఎవరికి ఇవ్వవలసిన పని లేదని ఈ సందర్భంగా ఏపియం తెలియజేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కు సంబంధించి అవగాహన కల్పించడానికి హాజరైన డిఆర్పి సాగర్ మాట్లాడుతూ.. పాలకు సంబంధించిన బై ప్రొడక్ట్స్,వివిధ రకాల స్పైసెస్ పౌడర్లు,తినుబండారాలు,ఆహార,పానీయాలు, మొదలగు అంశాలలో ప్యాకింగ్ బ్రాండింగ్ తో,పరిశుభ్రత,నాణ్యత ప్రమాణాలతో, వివిధ రకాల యంత్రాలను వినియోగించుకోవడంతో ఉత్పత్తులను తయారు చేసే విధివిధానాలన్నీ జిఎం ఇండస్ట్రీస్ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడమే కాకుండా మార్కెటింగ్ యంత్ర పరికరాల వినియోగం సబ్సిడీ అందించువరకు లబ్ధిదారులకు ప్రాజెక్టు తోడుగా ఉంటుందని సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు సురేష్, నరసయ్య, శ్రీలత,నాగరాజ్, జయంతిక,వివిధ గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండలం సత్యం పహాడ్ గ్రామ పంచాయతిలో

# మహిళా సమైక్య భవనం పనుల ప్రారంభోత్సవం

**త్రిపురారం మండలం నల్లగొండ జిల్లా**
**మీడియా టుడే రిపోర్టర్**
స్థానిక శాసనసభ్యులు శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారి ఆదేశానుసారం గురువారం త్రిపురారం మండలం సత్యంపహాడ్ గ్రామ పంచాయతీ నడిమి తండ లో సర్పంచ్ ఇస్లావత్ పావని హనుమంతు గారి ఆధ్వర్యంలో మహిళా సమైక్య భవన నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లంపల్లి జానయ్య గారు,మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చి రెడ్డి గారు,మాజీ ఎంపీపీ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులను నాయకులు ప్రారంభించి,మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడు తుదన్నారు .మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డీసీసీ ఉపాధ్యక్షులు మైలారు శెట్టి సైదయ్య గారు, త్రిపురారం మహిళా అధ్యక్షురాలు పద్మ గారు, కంపసాగర్ సర్పంచ్ కొండ భాస్కర్, అంజన పల్లి మాజీ సర్పంచ్ వీరయ్య,సత్యం పహాడ్ మాజీ సర్పంచ్ సేవ నాయక్, సత్యం పహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాంకోటి,సత్యం పహాడ్ ఉపసర్పంచ్ బాలు, పంచాయతి సెక్రటరి మమత, వార్డ్ మెంబెర్లు లావుడి కైక,సక్రు మరియు తండ పెద్దలు పంతుల,సోమని,బద్దు,గోపాల్, మోతిలాల్, బాలోజీ, సాము, బోడ మరియు మహిళలు కైక,లలిత మరియు త్రిపురారం సోషల్ మీడియా కోర్డినేటర్ విద్యా సాగర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## "సర్", (ప్రత్యేక సమగ్ర సవరణ ) సమావేశం లోపాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మస్కు నర్సింహా

**మీడియా టుడే వలిగొండ జూలై : 02**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతాళ్ళగూడెం గ్రామ పంచాయితీ ఆవరణలో గ్రామ సర్పంచ్ మోటే జంగమ్మ లింగస్వామి అధ్యక్షతన "సర్" ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిగిన సమావేశంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్కు నర్సింహా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బిఎల్ఓ ఒక్క ఓటరు కు ఎన్యూమరేషన్ ఫారం ఇస్తారు. కాబట్టి వివిధ బిఎల్ఏ లు ప్రతి ఒక్కరు కూడ ఏన్యుమరేషన్ ఫారంలో వివరాలు ఎలా వ్రాయాలో ఓటర్లకు వివరిస్తూ ఒక్క ఓటు కూడ కోల్పోకుండా చూసుకోవాలని అదేవిదంగా బిఎల్ఓ కు సహకరించాలని, రెండు చోట్ల ఓటు ఉన్నట్లయితే ఏదో ఒక చోట మాత్రమే ఓటు ఉండేటట్లు చూసుకోవాలని ఓటర్లకు సూచించాడు. వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు మరియు ఓటర్లు కూడ తమ వివరాలతో ఈ "సర్" కార్యక్రమం సవ్యంగా జరిగేటట్లు విజయవంతం చేయాలనీ కోరారు. ఈ సమావేశం లో పంచాయితీ కార్యదర్శి కోల మత్స్యగిరి, వార్డు మెంబరు నారి లింగస్వామి బిఎల్ఓ, అంగన్వాడీ కార్యకర్త పలుసం రామనర్సమ్మ ఓటర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## డిపో మేనేజర్ సారు పాఠశాల సమయానికి బస్సులు నడపండి


**భైంసా జూలై 02 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



వాలేగాం గ్రామానికి చెందిన విద్యార్థులు చదువుకోవడానికి దేగాం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు 20 మంది విద్యార్థులు వస్తారు. వాలేగాం గ్రామం నుంచి ఉదయం 8 : 50 నిమిషాలకు గడ్ చందా బామ్నీ బస్ వస్తుందని అదే బస్సులో వచ్చి పాఠశాల సమయానికి చేరు కుంటున్నామాని సాయత్రం సమయంలో పాఠశాల 4: 15 నిమిషాలకు సెలవు కావడంతో వాలేగాం గ్రామానికి వెళ్లడానికి కోసం సమయానికి బస్సు లేదని విద్యార్థులు అంటున్నారు. గంటలకొద్దీ వాలేగాం వెళ్ళే రోడ్డు లో వేచి ఉంటున్నామని భైంసా నుంచి గడ్ చందా బామ్నీ వెళ్ళే బస్సు సాయత్రం 4: 30 నిమిషాలలో వదలాలని విద్యార్థులు డిపో మేనేజర్ కు కోరుతున్నారు. ముందే వర్షం కాలం గంటలు కొద్ది రోడ్డు మీద ఇలా నిల్చోవాలనిప్రశ్నిస్తున్నారు. సమయానికి బస్సు వదలాలని విద్యార్థులు యొక్క తల్లితండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని తల్లిదండ్రులు డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బుజాలు ఎందుకు తడుము కుంటున్నాయి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**జూలై 2 న్యూస్,**



రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంటే కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు బుజాలు ఎందుకు తడుము కుంటున్నాయి ,ఇన్నాళ్లు బంగ్లాదేశ్, రోహింగ్యాల ఓట్లతో పాటు మజ్లిస్‌తో చేతులు కలిపి డబల్, ట్రిబుల్ ఓట్లు నమోదుతో అధికారమును కొనసాగిస్తూ ఇప్పుడు దేశం సమాజం కోసం దేశ సురక్షిత పనులు చేస్తుంటే జీర్ణించుకోలేక బీజేపీ పై విషం చిమ్మడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ప్రజలు అందరూ వీరి డ్రామాలను గమనిస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లకు బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు కోలన్ శంకర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కన్వీనర్, కోపరేటివ్ సెల్ , జై బీజేపీ...జై మోదీ జై

## అమ్మ దీవెనలు అందుకున్న సిల్వేరి సాంబశివ



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 02,న్యూస్,**
మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు, దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు సిల్వేరి సాంబశివను శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయపల్లి శేఖర్ రెడ్డి, రాళ్లబండి కుమార్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొని సిల్వేరి సాంబశివకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందించాలి

**షాద్ నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత**



**మీడియా టుడే షాద్నగర్ జులై 02**
ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూర్గుల గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ విధానాన్ని షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందించాలని, ఫారాలను తిరిగి స్వీకరించిన అనంతరం వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బూత్ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ తహసీల్దార్ నాగయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు..

# ఓటరు జాబితా సవరణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి

**8వ వార్డు కౌన్సిలర్ సుధీర్**

**ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ**



**మీడియా టుడే షాద్నగర్ జూలై 02** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 8వ వార్డులలోని పలు కాలనీలో కౌన్సిలర్ సుధీర్ పర్యటించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది తో కలిసి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, అర్హులైన ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు అత్యంత కీలకమని, ప్రతి పౌరుడు ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# చర్చలకు పిలిచి అక్రమ అరెస్టులా

**హరీష్ రావుకు సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి,**

**మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్ మండల్(మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 2 న్యూస్,** చర్చల పేరుతో బీఆర్ఎస్ నాయకులను పిలిచి అక్రమ అరెస్టులకు పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని మాజీ మంత్రి హరీష్ రావు గారు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు, జీవన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలను అణిచివేసే చర్యలు తగవని, చర్చలకు ఆహ్వానించి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గారితో పాటు మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

**-సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎండి పాషా**

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు డిమాండ్**



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 2** :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి.బి.జి. రామ్ జి చట్టాన్ని రద్దు చేసి, జాతీయ ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలని, అలాగే లేబర్ కోడ్స్ చట్టాన్ని, విద్యుత్ సంస్కరణల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎండి పాషా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు డిమాండ్ చేశారు. గురువారం చౌటుప్పల్ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో చిన్నకొండూరు చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను నిలిపివేసి, పాత చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు. లేబర్ కోడ్స్ ద్వారా కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని, విద్యుత్ సంస్కరణల చట్టం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఉపసంహరించుకుని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు యాట బాలరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శివ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య మానే సాలయ్య,నేరేడు మహేష్ కూలీలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శుద్ధి ఓటర్ జాబితా - శక్తివంతమైన ప్రజాస్వామ్యం



**బాలాపూర్ రిపోర్టర్ (మీడియాటుడే రిపోర్టర్ )జూలై 2 న్యూస్,** SIR ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటు ముఖ్యం ప్రతి ఓటు విలువైనది+నవీజ ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్లోని మూడవరోజు ప్రతి ఇంటికి తిరిగి ఎన్నిమోరేషన్ ఫామ్స్ ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్కటి ఓటు హక్కు విలువ ఎన్యుమరేషన్ ఫామ్స్ ఎలా నింపాలి 2002లో ఓటర్ జాబితా ఉన్నవాళ్లు ఏ విధంగా నింపాలనేది లేనివాళ్లు ఏ విధంగా నింపాలి కొత్త అప్లికేషన్ ఉన్నవాళ్లు ఏ విధంగా ఫిలప్ చేయాలనేది ప్రతి ఒక్కటి వివరిస్తూ అందరికీ అవగాహన కల్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో 212 మరియు 218 బూత్ దీూా ఆఫీసర్లు తో దీూా 2 ఇంద్రావత్ రవి నాయక్ జుఞ కార్పొరేటర్ జనరల్ సెక్రెటరీ మీర్పేట్ , కొంద్రు దేవా దీబ్రీ నుండి పాల్గొనడం జరిగింది

# అర్హులందరికీ రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- రేషన్ కార్డులు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి**



**అశ్వారావుపేట ప్రతినిధి మధు, జూలై 2 ( మీడియా టుడే):** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలకమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు.గతంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తోందన్నారు.ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు నంద్రు రమేష్, యూత్ నాయకుడు జూపల్లి ప్రమోద్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాలుగో రోజుకు సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్ష

**- యాజమాన్యం స్పందించాలని డిమాండ్**




**మణుగూరు, జూలై 2( మీడియా టుడే):** సింగరేణి అధికారులకు పే అప్‌గ్రేడేషన్‌ను అమలు,పర్‌ఫార్మెన్స్ రిలేటెడ్ పే ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది.ఈ ఆందోళనకు రోజురోజుకూ అధికారుల మద్దతు పెరుగుతోందని సీఎంఓఏఐ మణుగూరు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, పే అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిలు, ఇతర సర్వీస్ బెనిఫిట్స్‌కు సంబంధించిన న్యాయమైన డిమాండ్లపై యాజమాన్యం ఇప్పటికైనా సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. పలుమార్లు వినతిపత్రాలు సమర్పించి చర్చలు జరిపినా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంతోనే ఉద్యమాన్ని కొనసాగించాల్సి వచ్చిందని తెలిపారు.గత నాలుగు రోజులుగా పలువురు ఉన్నతాధికారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించడం ఉద్యమానికి మరింత బలాన్ని చేకూర్చిందన్నారు. కొందరు అధికారులు స్వచ్ఛందంగా రిలే నిరాహార దీక్షలో పాల్గొనడం అధికారుల ఐక్యతకు, తమ హక్కుల సాధనపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఏరియా అధికారులు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నాలుగో రోజు రిలే నిరాహార దీక్షలో సత్యనారాయణ,వై.బి.వి.కె.ఎస్.ఆర్.ఆర్.ఎ.ధీర్,వేణుగోపాల్ ,రాజ్‌కుమార్,శ్రీనివాస్,దీక్షిత్,హరిప్రసాద్, రేష్,తరుణ్, రమేష్,వినయ్, రఘురామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్ని వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 2**

గుడిసెల్లో నివసించే వారికే ప్రథమ ప్రాధాన్యతగా కొత్త ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తకోట ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో కొత్తకోట, మదనాపూర్ మండలాల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయించి పనులు ప్రారంభించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులు ప్రైవేట్ అప్పులపై ఆధారపడకుండా స్వయం సహాయక సంఘా ద్వారా రుణాలు పొందేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మండలంలో ఇండ్లు మంజూరై ఇంకా ప్రారంభం కాని 58 ఇళ్లను, మదనాపూర్ మండలంలో ప్రారంభం కాని 28 ఇళ్లను తక్షణమే ప్రారంభించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు రుణాలు ఇప్పించి అయినా వెంటనే నిర్మాణాలు ప్రారంభించే విధంగా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, రోజువారీ పురోగతిని పర్యవేక్షిస్తూ లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి అర్హులను వేగంగా గుర్తించి తమ లాగిన్ కు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గుడిసెల్లో నివసించే వారే ప్రథమ ప్రాధాన్యతగా ఇండ్ల మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**దొడ్డు రకం వరి వేయకుండా చర్యలు తీసుకోవాలి**

గ్రామాల్లో రైతులు దొడ్డు రకం వరి పంట వేయకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సన్న రకం వరి ధాన్యం మాత్రమే పండించేలా వారికి అవగాహన కల్పించాలని, పంట మార్పిడి పైన కూడా అవగాహన కల్పించాలని సూచించారు. సన్న రకం వరి ధాన్యం వేయడం ద్వారా రైతులకు బోనస్ కూడా వస్తుందని విషయాన్ని వారికి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా ధాన్ రకం వరి ధాన్యం వేయకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. దానివల్ల రైతులకు



నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలియజేశారు. విత్తన సరఫరా డీలర్లతో సమావేశం నిర్వహించి అటువంటి రకాలను అమ్మ వద్దని ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. అదేవిధంగా నానో యూరియా పైన కూడా రైతుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అంతకుముందు కార్యాలయ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించి లబ్ధిదారుల నుంచి నిర్మాణ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, హౌసింగ్ పీడీ విఠోబా, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ సునీత పల్లవి, మండల అధికారులు తదితరులు ఉన్నారు

# సంత అభివృద్ధికి అడుగులు

**- కాంక్రీట్ పనుల అంచనాల ప్రక్రియ ప్రారంభం**



**మణుగూరు, జూలై 2( మీడియా టుడే):** గ్రామీణ సంత (అంగడి) అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సంత ప్రాంగణంలో కాంక్రీట్ నిర్మాణ పనుల కోసం అంచనాల తయారీ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ అధికారులతో కలిసి సంత ప్రాంగణాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.వర్షాకాలంలో బురద, నీటి నిల్వలతో వ్యాపారులు, కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కాంక్రీట్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ సంత అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపుతూ అవసరమైన నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు.సంతను అన్ని వసతులతో అభివృద్ధి చేయడం ద్వారా వ్యాపారులకు, రైతులకు, వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత సంతలో పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు వ్యాపార కార్యకలాపాలు మరింత సౌకర్యవంతంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. గణేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ పోటీలలో పాల్గొనండి

**గీతం విద్యార్థులకు పిలుపు - జాతీయ స్థాయి పోటీలలో మరోసారి సత్తాచాటాలని సూచన**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 2 :** భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మక ఆవిష్కరణల కార్యక్రమమైన ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0లో చురుకుగా పాల్గొనాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన విద్యార్థులు, అధ్యాపకులను కోరింది. అధ్యాపకులను ఉద్దేశించి గీతం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ ఇంక్యుబేషన్ స్కీమ్ సమన్వయకర్త వికాస్ కుమార్ శ్రీవాస్తవ సూచనలు చేస్తూ, జాతీయ స్థాయి హ్యాకథాన్ కు సమర్పించేందుకు వీలుగా, విద్యార్థుల ఆశాజనకమైన ఆవిష్కరణలు, పరిశోధన ఆలోచనలు, తరగతి గది ప్రాజెక్టులు, ప్రయోగశాల నమూనాలను గుర్తించి, వాటికి మార్గదర్శకత్వం వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 ఎంపికైన ప్రతి ఆలోచనను ఒక ఫంక్షనల్ ప్రోటోటైప్ గా, ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ గా లేదా వాణిజ్యపరంగా లాభదాయకమైన ఉత్పత్తిగా అభివృద్ధి చేయడానికి 15 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఎంఎస్ఎంఈలు, సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే ఆచరణాత్మక, విస్తరించదగిన, సాంకేతిక ఆధారిత పరిష్కారాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వివరించారు. గీతం గతంలో సాధించిన విజయాన్ని ప్రస్తావిస్తూ, ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 5.0 కింద నిధుల కోసం విశ్వవిద్యాలయం నుంచి రెండు ప్రతిపాదనలు ఎంపికయ్యాయని శ్రీవాస్తవ తెలిపారు. కాలిన గాయాలకు పోర్టబుల్ డ్యూయల్-మోడ్ చికిత్సా పరికరమైన ఫ్లెక్సీహీల్ ను అభివృద్ధి చేసినందుకు డాక్టర్ సత్యవ్రత డాష్ కు 10.2 లక్షల రూపాయల ప్రభుత్వ మద్దతు లభించగా, తీరప్రాంత విపత్తుల పర్యవేక్షణ, సుస్థిర మత్స్య పరిశ్రమ కోసం ఏఐ ఆధారిత స్మార్ట్ బాయ్ నెట్ వర్క్ అయిన కోస్ట్-సేఫ్ కోసం చంద్రకాంత మహంతి 11.9 లక్షల రూపాయలు సాధించారన్నారు. ప్రస్తుత ఎడిషన్లో గీతం మరింత గొప్ప విజయాన్ని సాధించగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వినూత్న ఆలోచనలు ఉన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇంక్యుబేషన్, మెంటరింగ్ మద్దతుతో తమ భావనలను నిధులు పొందే ప్రాజెక్టులుగా మార్చుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్ 6.0 కోసం జులై 5 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని, ఎంఎస్ఎంఈ ఇన్నోవేషన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుని, తమ ప్రతిపాదనలను సమర్పించేటప్పుడు గీతంను హోస్ట్ ఇన్ స్టిట్యూట్ గా ఎంచుకోవాలని సూచించారు. ఈ హ్యాకథాన్ పునరుత్పాదక శక్తి, శక్తి సామర్థ్యం, ఆటోమోటివ్ టెక్నాలజీ, ఇండస్ట్రీ 4.0, 5.0, రోబోటిక్స్, ఆటోమేషన్, ఇంకా ఇతర అత్యాధునిక సాంకేతికతల వంటి రంగాలలో ఆలోచనలను ఆహ్వానిస్తుందన్నారు. ప్రతిపాదిత ఆవిష్కరణలు నూతనంగా, విస్తరించదగినవిగా, సామాజికంగా సంబంధితమైనవిగా ఉండాలని, వాణిజ్య సామర్థ్యంతో పనిచేసే నమూనాలుగా అభివృద్ధి చేయగల సామర్థ్యాన్ని

GITAM
DEEMED TO BE UNIVERSITY

కలిగి ఉండాలని స్పష్టీకరించారు. హ్యాకథాన్ గత సంచికలో సాధించిన అద్భుతమైన పనితీరును కొనసాగిస్తూనే, భారతదేశ ఆవిష్కరణ, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థకు గీతం తన సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు వీలుగా, అర్హులైన విద్యార్థులను, పరిశోధన బృందాలు చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించవలసిందిగా అధ్యాపకులను శ్రీవాస్తవ కోరారు.

# విబిజి రాంజీ ఉపాధి పథకం రద్దు చేయాలి

## రైతు సంఘం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 2):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబి రాంజీ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మాత్రమే అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలియజేసి ర్యాలీగా బయలుదేరి గ్రామీణ ఉపాధి హామీ కూలీల తో కలిసి రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జేషియా నాయక్ మాట్లాడుతూ జులై 1 నుండి విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయాలని దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రకటించిందని, కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోరాడి వాము పక్షాలు మద్దతు సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తేవడానికి తీవ్రంగా వ్యతిరేకించారని. 125 రోజుల పని దినాలని ప్రచారం చేస్తున్నారు కానీ నిధులు కేటాయింపు బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవాలని చూస్తుందని వారు ఆరోపించారు. గతంలో 90% నిధులు కేంద్రమే ఇచ్చేది దానిలో 40% కోత పెట్టి 60% మాత్రమే ఇస్తారట నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇది దుర్మార్గం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజులు పని బంద్ చేయాలని,కొత్త చట్టంలో ఉన్నదని కనీస వేతనాల గురించి కొత్త చట్టంలో పేర్కొనలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టం యొక్క ఉద్దేశం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీని నిర్వీర్యం చేయాలనే కుట్ర దాగి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని కూలీలు అందరు కూడా ఆలోచించి ఉద్యమాలు పోరాటాలు చేయకపోతే భవిష్యత్తులో ఉపాధి హామీ లేకుండా పోతుందని వారు అన్నారు.ఉదయము సాయంత్రం, పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయాలని, ఫోటోలు అప్లోడ్ అయితేనే ఆన్లైన్లో వేతనాలు వస్తాయని లేకపోతే రావని వారు అన్నారు.పని గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం దీనిలో లేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికీ ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తుందని ఈ చట్టంలో ఉందని వారు అన్నారు మెట్లు ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగాలు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదని వారు అన్నారు. ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని గుర్తు చేశారు కూలీలు పని హక్కును హరించే కొత్త చట్టాన్ని మన గ్రామంలో లేదా మండలాల్లో అమలు చేయకూడదని, అధికారులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఈ చట్టాన్ని ఈ రాష్ట్రంలో అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కోసం క్షేత్రస్థాయిలో పిలుపు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతోపాటు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శంకర్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం మెట్ల సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలు, వెంకట్రావు, గోపాల్, సిపిఎం పార్టీ నాయకులు ఎండి లాల్ మహమ్మద్, కృష్ణయ్య,బాలీశ్వరయ్య, సిపిఎం పార్టీ వార్డ్ మెంబర్లు గౌరీ, బాలరాజు, నాయకులు స్వామి, పాండు, శంకర్, బాలు, దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాధాకృష్ణ,ఉపాధి హామీ కూలీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

**విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకత మాదిగల ఆయుధాలు కావాలి**

**అత్యధిక జనాభా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో ప్రథమ స్థాయికి చేరుకోవాలి**

**జులై 7న మాదిగల (ఎమ్మార్పీఎస్)జెండా పండుగను విజయవంతం చేయాలి**

**యాదాద్రి దేవస్థానము ట్రస్ట్ బోర్డులో మాదిగ సామాజిక వర్గానికి, యాదాద్రి జిల్లా వాసులకు అవకాశం కల్పించక పోవడం అన్యాయం కమిటీని సరిదిద్దాలి**

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ**

మీడియా టుడే, జూలై 02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి: తరతరాలుగా విద్యాపరంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, ఆర్థికంగా తీవ్రంగా వెనకబాటుతనానికి గురైన మాదిగ ప్రజలు విజ్ఞానం, నైపుణ్యం, సృజనాత్మకతలను ఆయుధాలుగా చేసుకొని అన్ని రంగాల్లో ఎదగడానికి నడుం బిగించాలని జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జిల్లా స్థాయి అత్యవసర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ టైగర్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు రాజీ లేని పోరాటం చేసి ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ, మాదిగ జాతికి ఎస్సీ వర్గీకరణను సాధించి పెట్టాడని అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను సంపూర్ణంగాసద్వినియోగం ''ని విద్యా , ఉద్యోగాలలో రాణించాలని అన్నారు. మాదిగల్లో అక్షరాస్యత తక్కువగా ఉన్నందున ఇకపై ఎవరు చదువులకు దూరం కావద్దని అన్ని మార్గాలను ఉపయోగిం చుకొని ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య, ఉన్నత విద్యలో ముందుకు సాగాలని అన్నారు. వివిధ కారణాలవల్ల చదువులకు దూరమైన విద్యార్థిని విద్యార్థులు తక్షణమే బడి బాట పట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు విద్యా, ఉద్యోగ ,సామాజిక ,ఆర్థిక, వ్యాపార , రాజకీయ మొదలగు రంగాల్లో ప్రథమ స్థాయిలోకి చేరుకోవడానికి ఇప్పటినుండి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయించిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేలో తెలంగాణలో అత్యధిక పేదరికం కలిగి ఉన్న కులంగా మాదిగలే ఉన్నారని తేలిందని, అలాగే భూమిలేని వారిలో , ఆస్తులు లేని వారిలో, మరియు రోజువారి కూలి పని చేసుకుంటున్న వారిలో మాదిగలే మొదటి స్థానంలో ఉన్నారని స్పష్టంగా బయటపడిందని అన్నారు. అందువల్ల పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యతను తొలగించుకోవడం కోసం, సామాజిక అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా మాదిగ జాతి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని అన్నారు. అందులో భాగంగా మందకృష్ణ మాదిగ నడుపుతున్న ప్రతి పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మాదిగ జాతి కోసం మొదలైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 32వ వసంతంలోకి చేరుకుంటున్న సందర్భంగా జులై 7న మాదిగల జెండా పండుగగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేసి సంబరాలను అంబరాన్ని అంటే విధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట (యాదాద్రి) ట్రస్ట్ బోర్డులో అతిపెద్ద సామాజిక వర్గమైన



మాదిగలకు, యాదాద్రి జిల్లా వాసులకు స్థానం కల్పించక పోవడం దారుణమని ఈ విషయం ఖండిస్తున్నామని ప్రభుత్వం ట్రస్ట్ బోర్డు కమిటీ పట్ల పునఃరాలోచన చేయాలని లేని పక్షంలో ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టి ఉద్యమాన్ని చెపడుతామని అన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులునల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ,మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ నేత బండారు రవివర్ధన్ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,జిల్లా నాయకులు బండారు శివశంకర్ మాదిగ, కందుల నర్సింగ రావు మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, ఆడెపు శ్రీనివాస్ మాదిగ, అందే సాయి మాదిగ, కరీం, బూడిద నాగరాజు మాదిగ,నారికడప మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 2):** అచ్చంపేట సమీపంలో గల డిండి ప్రాజెక్టు ( రిజర్వాయర్ )నుండి వానకాలం పంటల కొరకై ఉప్పునుంతల మండలం లాత్తిపూర్ గ్రామం డిండి ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సాగునీటి విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి నిజాం నవాబు ప్రజల అవసరాల సాగు నీటిని దృష్టిలో పెట్టుకొని సాగునీటి కొరకు 1941లో 41 లక్షల 80 వేల అంచనా వ్యయంతో మొదలు పెట్టి 1943లో ఈ ప్రాజెక్టు సాగులోకి తీసుకురావడం జగిందని. ఈ ప్రాజెక్టును చాలా దృఢంగా నిర్మించడం జరిగిందని రైతులకు తెలియపర్చారు . ప్రాజెక్ట్ పూర్తి ఐనప్పటికీ అంచనా వ్యయంలో మిగులు బడ్జెట్ ని బాపని కుంట,చంద్ర సాగర్ రిజర్వాయర్లు నిర్మించడం జరిగిందని. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెద్దలు రేవంత్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసి ప్రతి గుంటకు ప్రతి గ్రామానికి సాగునీరు, తాగు నీరు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ పూర్తిచేసే ఈ ప్రాజెక్టును సాగులోకి తీసుకురావాలన్నాదే తమ ఉద్దేశం అన్నారు. డిండి రిజర్వాయర్ కింద ఉన్న ఉప్పునుంతల మండల గ్రామాల రైతుల పొలాలకు సాఫీగా నీరు అందించాలని ఉద్దేశంతో మరమ్మతుల కొరకు 35 లక్షలు మంజూరు చేయించి పనులు కూడా చేయడం జరిగిందని. ఇట్టి విషయం ఆయా గ్రామాల రైతులకు ఆలోచన చేయాలని, ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాబట్టి రైతులకు పెద్దపీట వేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉప్పునుంతల మండల అధ్యక్షులు, మండల నాయకులు, డైరెక్టర్లు, చైర్మన్లు వివిధ గ్రామాల సర్పంచులు యువజన కాంగ్రెస్ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీని సందర్శించిన బిజెపి నాయకులు

**- కనీస వసతులు కరువయ్యాయని ఆగ్రహం**

**- విద్యార్థులకు అందుబాటులోకి లైబ్రరీని తీసుకురావాలని డిమాండ్**

**మంథని జూలై 02 (మీడియా టుడే):** మంథని పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని (లైబ్రరీ) బీజేపీ మంథని టౌన్ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు గురువారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా సుబ్బాని సంతోష్ మాట్లాడుతూ గ్రంథాలయంలోని వసతులను, అక్కడి పరిస్థితులను వారు క్షుణ్ణంగా పరిశీలించినట్లు తెలిపారు.ఎంతో మంది విద్యార్థులకు,నిరుద్యోగులకు, పాఠకులకు విజ్ఞానాన్ని అందించాల్సిన లైబ్రరీ నేడు తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లైబ్రరీ పరిసరాలు లోపలి పరిస్థితులపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. గత రెండు నెలల నుంచి లైబ్రేరియన్ రిక్రూట్ కాకపోవడం,పాడైపోయిన కంప్యూటర్లు, పట్టుమని పదిమంది కూడా కూర్చోలేనంత స్థలం, ఆన్ డిమాండ్ బుక్ లో విద్యార్థులు, నిరుద్యోగులు ఎన్నిసార్లు నివేదనలు పెట్టుకున్న కావలసిన బుక్కులను, జర్నల్స్ ని ఆర్టికల్స్ ని అందించకపోవడం శోచనీయమన్నారు. లైబ్రరీ భవనం వెలుపల, ప్రహరీ లోపల భారీగా పిచ్చిమొక్కలు,ముళ్ళపొదలు పెరిగిపోయి కనీసం నడవడానికి కూడా వీల్లేని విధంగా తయారైందని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భవనం చుట్టూ ఇటుకల పెంటలు, చెత్తాచెదారం పేరుకుపోయిందని పాములకు స్వర్గధామంలా ఉందని మండిపడ్డారు. పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కూర్చోవడానికి సరైన హాల్, కుర్చీలు, బల్లలు లేవని,కనీస సదుపాయాలు కూడా కరువయ్యాయన్నారు. ఇప్పటికైనాప్రభుత్వం, లైబ్రరీ చైర్మన్ తక్షణమే స్పందించి మంథని ప్రభుత్వ గ్రంథాలయానికి నిధులు మంజూరు చేసి,పెరుగుతున్న విద్యార్థుల



,నిరుద్యోగుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని వీరికి అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, కార్యదర్శి పార్వతీ విష్ణువు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లైబ్రరీకి వచ్చే పాఠకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్పోరేటర్ భర్తను పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జులై 02(మీడియా టుడే )** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కంకణాల మౌనిక భర్త కంకణాల రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కాలుకు శస్త్రచికిత్స జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం వారి నివాసానికి వెళ్లిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా కంకణాల రాజు ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలను పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మునుపటిలాగే ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ మహంకాళి స్వామి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల కొరకు డైనింగ్ బల్లల సౌకర్యం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందం

**మీడియా టుడే న్యూస్,చెన్నరావు పేట, జూలై 02**



ప్రాథమిక పాఠశాల చెన్నారావుపేట లో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల సౌజన్యం తో విద్యార్థుల కొరకు డైనింగ్ బల్లల సౌకర్యం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు ఇల్ల సూరయ్య, అనిల్ పూదోట,మర్రి రాజు,కోర్పొజు మంజుల రాణి, కన్యధార అనిల్ కుమార్,భూక్య క్రాంతి పాల్గొన్నారు.

## బాణాల గ్రామంలో నల్లబెల్లం పట్టివేత



**మీడియా టుడే అచ్చంపేట (జూలై 2):** అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం బాణాల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గతావతి రాజేష్ కు చెందిన వ్యవసాయ పొలంలో అక్రమంగా నిల్వ ఉంచిన నల్లబెల్లంను పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు.అచ్చంపేట ఎక్సైజ్ ఎస్ఐ సతీష్, జిల్లా ప్రత్యేక బృందం సీఐ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి 25 బస్తాల్లో సుమారు 7.5 క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఎస్ఐ సతీష్ తెలిపారు. అసలు నిందితులను తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం గ్రామంలో జరుగుతుందని(ఇది అధికారికంగా ధృవీకరించబడని) స్థానిక ప్రచారం మాత్రమే. అని తెలిపారు.

## అచ్చంపేట నూతన ఎస్సైగా నరేష్ బాధ్యతలు.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 2):**



అచ్చంపేట పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన ఎస్ఐ నరేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో విఆర్ఓ లో ఉన్న నరేష్ ను అచ్చంపేట పోలీస్ స్టేషన్కు బదిలీ చేయగా ఈ మేరకు ఆయన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండల ప్రజలు అందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఫిర్యాదుదారులు నేరుగా వచ్చి సంప్రదించి సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

## రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ

**మీడియా టుడే,జూలై02/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాజానగరం గ్రామం గురువారం రోజు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ మరియు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వర రాజు, ప్రధానోపాధ్యాయులు హేమలత, ఉపాధ్యాయులు ఎండీ ఖాజా,రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు గుండ్రజు నరసింహ రాజు, కొత్వాల్ సాయినాథ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన పాల ఉత్పత్తి దారుల చైర్మన్లకు సన్మానం

**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజున నూతనంగా ఎన్నికైన పాల ఉత్పత్తి దారుల చైర్మన్లు ఆలేరు శ్రీ కృష్ణా పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ పంతం కృష్ణ, కొల్లూరు గ్రామం పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ ఆయలి కృష్ణలను సన్మానించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి

**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మూత్తిరెడ్డి గూడెం గ్రామం లోని ఏకెఆర్ కన్వెన్షన్ హాల్లో మొటకొండూరు మండలం చామపూర్ గ్రామానికి చెందిన తొడిగల సురేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువారులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లశీల సంజీవరెడ్డి.వీరివెంటా వాకిటీ వెంకట్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఐటీఐ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

## - సాంకేతిక నైపుణ్యాల కోసం ఐటీఐలో చేరండి -- ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు




**భద్రాచలం,జూలై 2( మీడియా టుడే):** ఆగస్టు--2026 విద్యా సెషన్‌కు సంబంధించి తొలి విడత ఐటీఐ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్‌సీవీటీ విధానంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో వివిధ ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్ ట్రేడ్లలో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్,సీఎన్‌సీ మెషినింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్ వంటి ఆధునిక సాంకేతిక కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.మొదటి విడత అడ్మిషన్లకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువును జూలై 10, 2026 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అభ్యర్థులు https://iti .telangana .gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, రోజువారీ ఆన్‌లైన్ మెరిట్ ప్రాతిపదికన మాత్రమే సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు మొబైల్ ఫోన్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని, అనంతరం ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, 1 నుంచి 10వ తరగతి బోనాఫైడ్ సర్టిఫికెట్లు, టీసీ, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ఇతర సంబంధిత ధ్రువపత్రాలతో సంబంధిత ఐటీఐలో హాజరు కావాలని సూచించారు.అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సాంకేతిక విద్య ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు కోరారు.

# ప్రారంభమైన వరి నాట్లు

**- శాస్త్రీయ సాగు పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి: డా. కొమరం లక్ష్మణరావు.**

**మణుగూరు,జులై 2(మీడియా టుడే):** గుట్టమల్లారం గ్రామంలో వరి సాగు పనులు జోరందుకున్నాయి. గ్రామానికి చెందిన రైతు బానోతు కోటేశ్వరరావు పొలంలో సోమవారం వరి నాట్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) డాక్టర్ కొమరం లక్ష్మణరావు




రైతులకు వరి నాట్లలో అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించారు. నాట్ల మధ్య సరైన దూరం పాటించడం, పొలంలో నీటి యాజమాన్యాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, సమతుల్య ఎరువుల వినియోగం, అవసరమైన దశల్లో కలుపు నివారణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.అలాగే ప్రభుత్వం సూచించిన వరి వంగడాలను ఎంపిక చేసుకుని, విత్తన శుద్ధి, నేల ఆరోగ్య పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తే దిగుబడితో పాటు నాణ్యత కూడా మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు బంతుల శ్రీను, కోర్సా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్

## బాలకార్మికులు లేని సమాజం కోసం మనవంతు కృషి చేద్దాం

## అనురాధ రావు అధ్యక్షురాలు - బాలల హక్కుల సంఘం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 02:** జీబశ్రీఎ 1ర నుండి 31 వరకు దేశ వ్యాప్తంగా రాజూవతీథ్అశీఅ వీబంఝఅ నిర్వహిస్తారు.ఇది ప్రత్యేక లక్ష్యంతో నిర్వహించే కార్యక్రమం, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,వీరిని రక్షించి వారి కుటుంబాలకు చేర్చడం, బాలల అక్రమరవాణా, బాల కార్మికులుగా మగ్గుతున్న చిన్నారులను, బిచ్చగాళ్ల ముఠాల్లో చిక్కుకున్న చిన్నారులను,వీధి బాలలను, భిక్షాటనం చేస్తున్న చిన్నారులను రెస్క్యూ చేయడం అని అనురాధ రావు - బాలల హక్కుల సంఘం అధ్యక్షురాలు అన్నారు.చీజ=దీ నివేదికల ప్రకారం భారత దేశం లో ప్రతి సంవత్సరం పదివేల పిల్లలు కనిపించకుండా పోతున్నారు, కొందరు దొరికినా, కొంతమంది పిల్లలు కనిపించడం లేదు. ప్రతి చిన్నారి వెనుక ఆ కుటుంబం ఆందోళన, బాధ, భయం ఉంటాయి. ఈ చిన్నారుల భవిష్యత్తు అంధకారం. తప్పిపోయిన చిన్నారులు - బాల కార్మికులుగా, అక్రమ రవాణా ముఠాల చేతుల్లో కొందరు, కొందరు రైల్వే స్టేషన్లో, బస్ స్టేషన్లో,వీధుల్లో భిక్షాటనం చేస్తూ, కొందరు చిన్నారులు ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తుంటారు. ఇది కేవలం ఒక పోలీస్ డ్రైవ్ కాదు, పిల్లల భద్రత కోసం దేశవ్యాప్తంగా జరిగే రక్షణ కార్యక్రమం. రక్షించిన చిన్నారులను ఎష్ట్రఅశ్రీఎ ఞవశ్రీట్ఝతీవ ఞశీఎఎఙవవ ద్వారా పునరావాసం కల్పిస్తారు.2025 సంవత్సరం ఆపరేషన్ ముస్కాన్లో 7678 చిన్నారులను రెస్క్యూ చేశారు.ఎక్కువగా రైల్వే స్టేషన్లో, బస్ స్టేషన్లో,ఇటుక బట్టీల వద్ద, మెకానిక్ షాపుల్లో, నిర్మాణ సంస్థ వద్ద, టీ స్టాల్స్ మరియు రిలిజియస్ ప్లేసులో రెస్క్యూ చేశారు.6718 మంది చిన్నారులు బాలకార్మికులు,357 మంది చిన్నారులు వీధి బాలలు,42 మంది చిన్నారులు భిక్షాటనం చేస్తూన్న వారు.తెలంగాణకు చెందిన చిన్నారులు 3891, ఇతర 12 రాష్ట్రాలకు చెందిన పిల్లలు,నేపాల్ నుంచి వచ్చిన పిల్లలు కూడా ఉన్నారు.1713 ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు,1718 మంది ఎంప్లాయర్స్/ట్రాఫికర్స్ పై కేసులు నమోదు చేశారు.మరి ఈ సంవత్సరం ఎంత మంది చిన్నారులు ఉన్నారో?తల్లితండ్రులకు సూచనలు ఇస్తున్నది బాలల హక్కుల సంఘం.1) పిల్లలకు మీ పోన్ నంబర్ గుర్తుండేలా నేర్పించండి.2) పిల్లలను వంటరిగా వదలి పెట్టకండి.3) జన సమూహ ప్రాంతాల్లో పిల్లలను



ఒంటరిగా వదలకండి.4 ) ఆరు బయట ఆడుతున్నారని, మీ పనుల్లో నిమగ్నం కావద్దు. వారిపై మీ దృష్టి ఉంచాలి.5) పిల్లలు కనిపించక పోతే మీ సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయండి, 24 గం॥ లు వేచి చూడాల్సిన పని లేదు, అప్రమత్తంగా ఉండాలి.6) ఎష్ట్రఅశ్రీఎ శ్రీఅఅవ అందు బాటులో ఉంటుంది,ఎక్కడైన పిల్లలు బిక్షాటన చేస్తున్న, బాల కార్మికులుగా కనిపించిన వెంటనే 1098 కాల్ చేయండి లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో చెప్పండి.7) రెగ్యులర్ తనీఖీలు నిర్వహిస్తే సమస్య చాల వరకు తగ్గుతుంది . ఎక్కువగా పిల్లలు ఎక్కడ పని చేస్తుంటారో,ఆ స్థావరాలు, ఆ సంస్థ వివరాలు ప్రభుత్వం వద్ద ఉంటాయి,అంటే ఇటుక బట్టీలు, కావచ్చు, ఞశీఅర్తీబఞ్అశీఅ కంపెనీలు, గాజుల ఫ్యాక్టరీలు, ఇతర ప్యాక్టరీలు. వీటిపై రెగ్యులర్గా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి, ట్రాఫికింగ్ ముఠాలను అదుపులోకి తీసుకోవాలి, బల్క్ బుకింగ్ చేస్తూన్న రైల్వే స్టేషన్లో,బస్ స్టేషన్లో సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలి. బాల కార్మికులను ఇతర రాష్ట్రాల నుండి తీసుకురావడానికి ఎక్కువగా రైల్వే ట్రాన్స్పోర్ట్ ఉపయోగిస్తారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించాలి.చిన్నారులను కాపాడడం సమాజం లో ఉన్న అందరి బాధ్యత. ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ఇంకా ముమ్మరం చేయాలి. ఇదొక మొక్కుబడి కార్యక్రమం కాకుండ బాలకార్మికులు లేని సమాజం కోసం మనవంతు కృషి చేద్దాం.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**మీడియా టుడే నిర్మల్: సోన్ మండలం జూలై 02, 2026 రిపోర్టర్ విలాస్**

గురువారం సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు పుస్తకాలలోని విషయాలకు సామాజిక అంశాలను అన్వయిస్తూ విద్యా బోధన జరగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంట గది, సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. కూరగాయలు, సరుకులను పరిశుభ్రమైన ప్రదేశంలో నిల్వ ఉంచాలని పేర్కొన్నారు. మెస్ కమిటీ ద్వారా వంటకు ఉపయోగించే కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పరిశుభ్రంగా లేని కూరగాయలను, సరుకులను వంటకు వాడరాదన్నారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, హాజరు వివరాలను అడిగి తెలుసుకు న్నారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు నిర్వహించిన పరీక్షకు సంబంధించి జవాబు పత్రాలను పరిశీలించారు. విద్యార్థులతో ఇప్పటి వరకు పూర్తయిన గణితం, భౌతిక శాస్త్రం పాఠాలకు సంబంధించి సబ్జెక్టుల్లో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులచే బోర్డు మీద లెక్కలను చేయించారు. ఆయా విషయాలలో విశిష్ట కృషి చేసిన శాస్త్రవేత్తల వివరాలను విద్యార్థులతో పంచుకున్నారు. సమాజంలోని వర్తమాన అంశాలు పరిశీలిస్తూ నైపుణ్యాలు మెరుగుపడేలా




చదువుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ప్రత్యేక అధికారి సుధాకర్, తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**మీడియా టుడే న్యూస్,చెన్నరావు పేట,జూలై 02** మండలం లోని అమీనాబాద్ గ్రామంలో మహిళ సమాఖ్య భవనానికి భూమి పూజ,బాపు నగర్ గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ళ కు ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళ సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.10 లక్షల రూపాయలతో మహిళ సమాఖ్య భవనానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు ఇచ్చారని,ఈ సందర్భంగా గుర్తు చేశారు.పేద ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు దప్పు వీరన్న,భూక్య క్రాంతి ల ఇళ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేశారు.రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చారని,త్వరలోనే ప్రొసీడింగ్ కాపీ లను లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి,సొసైటీ చైర్మన్ మురహరి రవి, సర్పంచులు దారా రంజిత్,రాంచంద్రు నాయక్,పీరి,ఏఈ ఉదయ్ కుమార్, ఉప సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,మాజీ సర్పంచ్ సిద్దన మల్లేశం,బండి బాలరాజు,నాయకులు దారవత్ రాములు నాయక్,వివో సంగం అధ్యక్షురాలు శ్రీలత, మాజీ అధ్యక్షురాలు శిరీష,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాధవత్ రాజు,రవి నాయక్, మురహరి రవి,మాజీ ఉప సర్పంచ్ లింగస్వామి వార్డు సభ్యులు అమ్మ రాశి, మహేందర్, రాజు,మురహరి మమత, సునిత,వెంకన్న, దప్పు వీరభద్రు, ప్రభుదాస్, మోహన్, రెడ్యా, వెంకటేష్, హటియా, సురేష్, బాల, రవి, నరేష్, రేవతి,దామోదర్,అరవింద్,ఐత తిరుపతి, పల్లకొండ నర్సయ్య,రామ్మోహన్,సిఏ రమ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించీన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజు ఆలేరు పట్టణానికి చెందిన వస్పరి రవి కుమార్తెతో, మోటకొండూరు మండలం, కాటేపల్లి గ్రామానికి చెందిన సోములు కుమారుడితో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ప్రయాణికుల ఇబ్బందులను తెలుసుకుంటున్న డిఎం.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 2):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో అచ్చంపేట ఆర్టీసీ డిపోకు నూతనంగా విచ్చేసిన ఆర్టీసీ డిఎం గురువారం అచ్చంపేట నుండి నాగర్ కర్నూల్ వరకు ఆర్టిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు ఉన్నటువంటి ఇబ్బందులను సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం సౌకర్యం కల్పించేందుకు, వారు ఇబ్బందులను గుర్తించేందుకు, బస్సులో ప్రయాణిస్తున్నామని ఆర్టీసీ డిఎం తెలిపారు.

## మహిళా సంఘాల గోడౌన్ల పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ.

**మీడియా టుడే అచ్చంపేట (జులై 2):**



అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన మహిళా సంఘాల గోడౌన్ల భూమి పూజ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం పై ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా (మహిళా సంఘాలకు) మహిళలకు భారీగా రైస్ మిల్లు, మరియు గోడౌన్ల నిర్వహించుకునే అవకాశాన్ని కల్పించిందని. దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక భూములు కేటాయింపుతో పాటు ఆర్థిక సాయం, సబ్సిడీలు, కూడా అందుతున్నాయి. మహిళలు వ్యాపార రంగంలో స్థిరపడాలని లక్ష్యంతో దళారుల ప్రమేయం లేకుండా మహిళ సంఘాల ఆధ్వర్యంలో వీటిని నడిపేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని. ఈ సందర్భంగా మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధికారులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవిత అరెస్ట్ దుర్మార్గం

### తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులు దామరోజు వీరాచారి


**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



కల్వకుంట్ల కవిత అరెస్టు దుర్మార్గం.తెలంగాణ ఉద్యమకారుల కోసం ఉప్పల్లో భూపోరాటం కార్యక్రమాన్ని అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని ఈ విషయాన్ని ఒక తెలంగాణ ఉద్యమకారుడిగా తీవ్రంగా ఖండిస్తున్నాను. స్వరాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారుల పరిస్థితి ఇలా ఉంటే ఏ ఒక్క రాజకీయ పార్టీ,ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయలేకపోతున్నారు అనడానికి ఈరోజు జరిగిన ఈ సంఘటనే నిదర్శనం అని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం నాయకులు దామరోజు వీరాచారి తెలిపారు.

## వ్యవసాయ పొలం దున్నుతూ గుండెపోటుతో మృతి చెందిన యువ రైతు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 02)**



కేటీదొడ్డి మండలంలోని వ్యవసాయ పొలం దున్నుతూ ఓ యూవ రైతు మృతి చెందారు. ఈ ఘటన గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని చింతలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాల ప్రకారం.. చింతలకుంట గ్రామానికి చెందిన యూవరైతు మాల వీరేష్(30) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. గురువారం తన వ్యవసాయ పొలం దున్నుతూన్న క్రమంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఆ యూవ రైతుకు భార్య, కూతురు ఉన్నారు. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనతో చింతలకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పిట్లంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జులై 02**




బుధవారం నాడు బాన్సువాడ నియోజకవర్గం నుంచి పిట్లం మీదుగా హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి పిట్లంలో ఘన స్వాగతం లభించింది.ఈ సందర్భంగా పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ ఆవైజ్ బేగ్, శబ్దం రెడ్డి, ఏ. అశోక్, బుగుడాల నవీన్ తదితరులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి పట్ల తమ అభిమానాన్ని, గౌరవాన్ని వ్యక్తం చేస్తూ స్థానిక నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యునిగా కల్వకుంట్ల రాము నియామకం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జులై 02**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యునిగా కల్వకుంట్ల రామును నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ రాముకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల రాము మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం మహాసభ ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకంపై పలువురు ఆర్యవైశ్య నాయకులు, సభ్యులు రాముకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యునిగా కల్వకుంట్ల రాము నియామకం

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జులై 02**



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యునిగా కల్వకుంట్ల రామును నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ రాముకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల రాము మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం మహాసభ ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకంపై పలువురు ఆర్యవైశ్య నాయకులు, సభ్యులు రాముకు శుభాకాంక్షలు తెలిపారు.

## పిట్లంలో గోహత్య నిషేధం కోరుతూ సంతకాల సేకరణ




**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జులై 02**

పిట్లం మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా గోవుల వధను పూర్తిగా నిలిపివేయాలని, గోహత్యను నిషేధించాలని, గోమాతను జాతీయ మాతగా మరియు గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గోవుల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గోభక్తులు, సామాజిక కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ 70 అడుగులకే పరిమితం చేయాలి

### ఎంపీ సురేష్ షెట్కర్‌కు బాధితుల వినతి

**నారాయణఖేడ్, జూలై 2:**



ఖేడ్ పట్టణంలోని జాతీయ రహదారి విస్తరణను ఇరువైపులా 35 అడుగుల చొప్పున మొత్తం 70 అడుగుల లోపే చేపట్టాలని, రహదారి విస్తరణతో ఆస్తులు కోల్పోతున్న బాధితులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపార, నివాస గృహాల యజమానులు గురువారం హైదరాబాదులో ఎంపీ సురేష్ షెట్కర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణం పక్కనే ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండడంతో పాటు రెండు బైపాస్ రోడ్లు, రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు చేస్తున్నందున పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పెద్దగా ఉండవని, అందువల్ల రహదారి విస్తరణను 70 అడుగులకే పరిమితం చేయాలని వారు కోరారు. రోడ్డు విస్తరణ వల్ల సుమారు 70 భవనాలు ప్రభావితమవడంతో దాదాపు వెయ్యి మంది జీవనోపాధి దెబ్బతింటుందని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు, జీవితకాల కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లు, దుకాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వారి వినతిపై స్పందించిన ఎంపీ సురేష్ షెట్కర్, జాతీయ రహదారుల శాఖ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌తో చర్చించి బాధితులకు సాధ్యమైనంత తక్కువ నష్టం కలిగేలా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు

### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జులై 02:**

గ్రామంలో ఇటీవల దొంగతనాలు, ఇతర నేరాలు పెరుగుతున్న దృష్టిలో పెట్టుకొని వాటినిఅరికట్టేందుకు గాను సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుధవారంరోజు గ్రామ శివారు ప్రాంతాలను ఆమె పరిశీలించారు. సీసీ కెమెరాల ఏర్పాటు చేయాల్సిన స్థలాలను గుర్తించారు. స్థానిక ఎస్ఐ రాజు సహకారంతో నేర నియంత్ర చర్యలు కఠినంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వారం రోజుల్లో మొత్తం కెమెరాల ను అమర్చుతామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాత తాళాలు వేసిన పాత ఇండ్లే లక్ష్యంగా దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. పరిసర ప్రాంతాలలో ఉండే ప్రజలు యువకులు ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీస్ లకు లేదా గ్రామ పంచాయతీ కి సమాచారం ఇవ్వాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు : పోలేపాక జానకి రాములు

**వలిగొండ మీడియా టుడే జూలై : 02**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలెపాక జానకిరాములు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి 52,500/- రూపాయల చెక్కును ముదలియార్ రవి కి గురువారం రోజు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, గ్రామ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, కాసుల వెంకన్న, ఎమ్మె మల్లేశం, కొండూరు సాయి, పోలెపాక గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

**-జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య**

**-రైతులకు అవసరమైన మేరకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయి.**

**-యూరియా యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా బుకింగ్ చేసుకుని కొనుగోలు చేస్తున్న రైతులు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

వానాకాలం--2026 సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించిందని, జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 691.13 మెట్రిక్ టన్నులు (15,359 బస్తాలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద 920.02 మెట్రిక్ టన్నులు (20,445 బస్తాలు), మార్క్ ఫెడ్ ఖమ్మం వద్ద 7,656.16 మెట్రిక్ టన్నులు (1,70,137 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991.51 మెట్రిక్ టన్నులు (22,034 బస్తాలు), కమీషనర్ రిజర్వ్ పూల్ (సీఆర్‌పీ)లో 6,898.05 మెట్రిక్ టన్నులు (1,53,290 బస్తాలు) నిల్వ ఉన్నాయని తెలిపారు. 2026 జూలై 2 నాటికి జిల్లాలో మొత్తం 17,156.88 మెట్రిక్ టన్నుల యూరియా (3,81,264 బస్తాలు) అందుబాటులో ఉందని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు యూరియా యాప్ ద్వారా 56,926 మంది రైతులు 1,80,738 బస్తాలను బుక్ చేసుకొని, 1,60,316 బస్తాలను కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా యాప్ ద్వారా రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేస్తున్నారని వివరించారు. రైతు సోదరులు ఎలాంటి అపోహలకు గురి కాకుండా అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. ప్రతి మండల పరిధిలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో యూరియా నిల్వలు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని, రైతులు యూరియా లభ్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చదువే భవిష్యత్తుకు బలమైన పునాది

**ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించిన కలెక్టర్**

**కేజీబీవీ పాలకుర్తిలో విద్యా ప్రమాణాలు, వసతులు, పారిశుద్ధ్యంపై సమగ్ర తనిఖీ**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే జులై 02:**

చదువే భవిష్యత్తుకు బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, బోధనా విధానం, వసతి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, మధ్యాహ్న భోజనం వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా 8వ తరగతి తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యాంశాలను చదివించి, వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. ప్రతి విద్యార్థి స్పష్టంగా చదవగలిగేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం ఇంటర్ మొదటి సంవత్సరం తరగతి గదిని సందర్శించి, ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీసీలో 34 మంది, బైపీసీలో 24 మంది విద్యార్థులు ఉన్నట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ తరగతిలో విద్యార్థులకు గణితంలో లెక్కలు వేయించి, వారి విషయావగాహనను పరిశీలించారు. గణితంలో సూత్రాలను కేవలం బట్టీ పట్టడం కాకుండా భావనలను పూర్తిగా అర్థం చేసుకోవాలని సూచించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ తరగతిలో జువాలజీకి సంబంధించిన ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించారు. "పెప్టిక్ ఆసిడ్ అంటే ఏమిటి?" వంటి ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. 7వ, 9వ తరగతులను కూడా సందర్శించి, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. 10వ తరగతి గదిని సందర్శించి, అకాడమీ ఆన్లైన్ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రియల్ నంబర్స్, మెన్సురేషన్, లాగరిథమ్స్ వంటి అంశాలను వివరించారు. విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడిన కలెక్టర్, వారు ఏ గ్రామానికి చెందిన వారు? వారి తల్లిదండ్రులు ఏం చేస్తారనే? విషయాలపై ఆరా తీశారు. పలువురు విద్యార్థులు తమ తల్లిదండ్రులు రైతులని కలెక్టర్ కు చెప్పారు. విద్యార్థులు అందరూ కష్టపడి చదివి, తల్లిదండ్రులకు అండగా నిలవాలని, చదువే భవిష్యత్తుకు ఆధారం అని ప్రోత్సహించారు. భవిష్యత్తులో పెద్ద విద్యాసంస్థల్లో సీట్లు సాధించే లక్ష్యంతో కష్టపడి చదవాలని, ప్రతిరోజూ కనీసం రెండు గంటలు అదనంగా చదువుకు కేటాయించాలని, ఒక్కరోజు కూడా తరగతులకు గైర్హాజరు కాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. అకడమిక్ ఫ్రేమ్‌వర్క్‌కు అనుగుణంగా బోధన సాగించాలని, ప్రతి అంశాన్ని కాన్సెప్ట్ ఆధారంగా వివరించాలని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న టూల్ కిట్ ప్రకారం ప్రతి 15 రోజులకు పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి, విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలని సూచించారు. సందేహ నివృత్తి తరగతులు, లైవ్ క్లాసులను పూర్తిస్థాయిలో వినియోగించి, విద్యార్థులు ప్రతి సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టులపై పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని, విద్యార్థులు సందేహాలు అడిగేలా ప్రోత్సహించి, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేందుకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పాఠశాలలో ఆన్లైన్ తరగతులకు ఇంటర్నెట్ సౌకర్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలోని అగ్నిమాపక యంత్రం గడువు ముగియడంతో వెంటనే కొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి, అవసరమైన పరికరాలు పూర్తిగా అందుబాటులో ఉండాలని, పాఠశాల నిర్వహణ పూర్తిగా క్రమబద్ధంగా ఉండాలని, ఉపాధ్యాయుల హాజరు, సెలవుల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. 6వ తరగతి గదిని పర్యవేక్షించి, విద్యార్థుల అభ్యాసనాన్ని పరిశీలించారు. పాఠశాలలో వైద్య సేవలను పరిశీలిస్తూ, ఏఎన్ఎం నీరజతో మాట్లాడి, మందుల నిల్వలు, ఐ డ్రాప్స్ అందుబాటులో ఉన్నాయా? అని తెలుసుకున్నారు .వంటశాలను సందర్శించి, ఆ రోజు మెనూ ప్రకారం వండిన వంటకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంకాయ కూర, పప్పు తయారు చేసినట్లు సిబ్బంది వివరించారు. డైట్ చార్ట్‌ను వంటగది ముందు ప్రదర్శించాలని, వంటశాలలో పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. సరకుల స్టోర్ రూమ్ ను పరిశీలించి, వస్తువులను క్రమబద్ధంగా భద్రపరచాలని చెప్పారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసేలా మరమ్మతులు చేయించాలని, ఆర్వో ప్లాంట్ పనిచేస్తుందో? లేదో? ఆరా తీశారు. పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. విద్యా నాణ్యతతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రత, వసతి సౌకర్యాలన్నింటిలోనూ ఎలాంటి అలసత్వం లేకుండా పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ వేదవతి, ఎంఈవో, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి,ఆర్డీవో కృష్ణవేణి

### గోవిందరావుపేట- ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాలు



**ములుగుజిల్లా జూలై02(మీడియా టుడే)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం--2026 అమలు తీరును పరిశీలించేందుకు ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల నమోదు అధికారి కృష్ణవేణి గురువారం గోవిందరావుపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడిన ఆమె, ఇంటింటి గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని, ఫారాలు నింపే సమయంలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. ఫారాల నింపే ప్రక్రియలో ఎలాంటి తప్పులు, సమాచారం లోపాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామకం

**ములుగు, జూలై 2 (మీడియా టుడే )**

ములుగు జిల్లా, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీ పి సి సి ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ నూతన మండల కమిటీల వివరాలను గురువారం అధికారికంగా ప్రకటించారు. నూతన మండల అధ్యక్షుల వివరాలు:మల్లంపల్లి మండలం: చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డిములుగు మండలం: మునిసేపల్లి కుమార్ గౌడ్వెంకటాపూర్ మండలం: బండి శ్రీనివాస్గోవింద రావుపేట మండలం: పాలడుగు వెంకటకృష్ణతాడ్వాయి మండలం: మంకిడి నరసింహ స్వామిఏటూరునాగారం మండలం: దేవులపల్లి విజయ్ కుమార్ఏటూరునాగారం పట్టణ అధ్యక్షులు: కె. రంజిత్ కుమార్కన్నాయిగూడెం మండలం: జాడి రాంబాబుమంగపేట మండలం: చెట్టిపల్లి వెంకటేశ్వర్లుఅంకితభావంతో పనిచేయాలి: పైడాకుల అశోక్ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులం దరికీ తన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ.. నూతన అధ్యక్షులంతా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, మంత్రి సీతక్క గారి సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు అందరినీ కలుపుకుంటూ మండలాల్లో పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఆయన కోరారు



## ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా: మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జులై 02**

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రతి పార్టీ కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం మండలంలో దీ=వా మండల పార్టీ అధ్యక్షులు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఇంటింటి ఓటరు గణన విధివిధానాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఓలు (దీూం) ఎదుర్కొంటున్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ షిండే మాట్లాడుతూ, ఇంటింటి ఓటరు గణనను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, పార్టీ కార్యకర్తలు ఎలాంటి అధైర్యానికి గురికావద్దని, ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దిశ కమిటీ సమావేశానికి సంబంధించి నివేదికలు సిద్ధం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**జూలై 02, 2026-నిర్మల్ టౌన్: మీడియా టుడే**

శుక్రవారం జరిగే దిశ కమిటీ సమావేశానికి సంబంధించి అన్ని నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం కలెక్టర్ దిశ కమిటీ సమావేశ నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంబంధిత ప్రజాప్రతినిధులందరికీ దిశ కమిటీ సమావేశానికి సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రతి అధికారి వారి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలు పొందిన లబ్ధి వివరాల నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. నివేదికలు పారదర్శకంగా ఉండాలన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, పథకాల వివరాలను సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్న ఇస్లామిక్ మతస్తులు స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు

**రంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి జూలై 2**



ఇస్లామిక్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గత 15 రోజుల క్రితం అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్రకు బయలుదేరిన 53 మంది భక్తులు పవిత్ర యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. యాత్రికులకు అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫీస్ మహమ్మద్ ఫయాజ్ అలీ ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో కుటుంబ సభ్యులు, బంధువులు యాత్రికులను ఆత్మీయంగా ఆహ్వానించారు. యాత్ర విజయవంతంగా ముగియడంతో యాత్రికులు ఆనందం వ్యక్తం చేశారు. అల్ మిజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజర్ మహమ్మద్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ, ఇస్లామిక్ నూతన సంవత్సరంలో గత 15 రోజుల క్రితం తొలి ఉమ్రా యాత్రను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. హజ్ యాత్ర పూర్తి చేసుకున్న అనంతరం జిద్దా విమానాశ్రయంలో ఉమ్రా యాత్రికులను స్వాగతించి, వారితో కలిసి ఉమ్రా నిర్వహించారని తెలిపారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 2:**

అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ సూచించారు. రాయికల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న అమృత్ 2.0 అభివృద్ధి పనులను గురువారం అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం పట్టణంలోని చిల్డ్రన్స్ పార్కును సందర్శించి...పార్కు పనులు నిర్దేశిత వేగంతో కొనసాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసి...సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పథకం పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమీషనర్ మనోహర్ గౌడ్, నాయకులు తురగ శ్రీధర్, మేనేజర్ వెంకట్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారీని మాజీ ఎమ్మెల్సీ కవిత అరెస్టు చేసిన తీరుని తీవ్రంగా ఖండిస్తున్నాం

**అరెస్టు చేసిన కవితని వెంటనే విడుదల చేయాలి**

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్)రాష్ట్ర కార్యదర్శి తమ్మడి పద్మారావు**




**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పక్షాన నిబద్ధతతో కొట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారిని మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత అరెస్టు చేసినటువంటి తీరును తీవ్రంగా ఖండిస్తున్నాననీ ఇచ్చినటువంటి హామీలు కాలయాపనతో గడుపుతున్నారని ప్రభుత్వం ఏర్పడి సగం కాలం కావస్తున్నా కూడా ఎక్కడా కూడా ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయకపోవడం బాధాకరమైనటువంటి ఆవేదనతో చేసిన పోరాటంలో ఎటువంటి తప్పులేదు. ప్రభుత్వం నిరంకుశంగా ప్రవర్తిస్తూ ఒక పార్టీ అధ్యక్షురాలిని ఒక మహిళ ఉద్యమకారీనినీ ఈ విధంగా అరెస్టు చేసి ఆమెను మానసికంగా దెబ్బతీయాలని ప్రవర్తిస్తున్న ప్రభుత్వం తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ ఉద్యమకారుల కొరకు ఎవరు నిలబడ్డ కొట్లాడిన వారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలియజేస్తున్నాం. అరెస్టు చేసిన కవితని వెంటనే విడుదల చేయాలినీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టియుఎఫ్)రాష్ట్ర కార్యదర్శి తమ్మిడి పద్మారావు అన్నారు.

# ఏటూరునాగారంలో ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ పూజలు

**భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు**

**పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకోలు**

**ఏటూరునాగారం, జూలై 02(మీడియా టుడే)**

మండల కేంద్రంలో బొడ్రాయి 14వ వార్షికోత్సవ పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. వేదపండితులు యల్లాప్రగడ రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం జరిగిన ఈ ఉత్సవాల్లో భాగంగా బొడ్రాయి అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాలు, నీళ్లతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఏటూరునాగారంలో 2012లో బొడ్రాయి అమ్మవారిని ప్రతిష్టించామని, అప్పటి నుంచి ప్రతి ఏటా వార్షికోత్సవ పూజలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి దూప దీప నైవేద్యాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి, బోనాలను సమర్పించారు. అలాగే బెల్లం షాకతో అమ్మవారికి ఆరగింపు చేశారు. గ్రామంలోని మహిళలు తమ ఇళ్ల నుంచి తెచ్చిన నీటితో బొడ్రాయికి అభిషేకం నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. ఈ పూజలతో ఏటూరునాగారంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ చైర్మన్ అలువాల శ్రీనివాస్, సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రముఖులు బచ్చు సతీష్, వేణుగోపాల్ లాహోటి, నూతి రమేష్, విజయ్, కూనూరు అశోక్, ఆనందం మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత బీపీ, షుగర్ టెస్ట్ లు నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు స్వయంగా దరఖాస్తు దరఖాస్తులు స్వీకరించానని ప్రజా శ్రేయస్సు కొరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లా లోని ప్రజలు ఈ అవకాశమును వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత బీపి షుగర్ టెస్ట్ లు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా రాబోవు రోజులలో పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, సీనియర్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు,కమర్తపు మురళి ,రుద్రగాని ఉపేందర్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,కిలారు అనిల్ కుమార్,కల్వకుంట్ల గోపాల్, బచ్చలకూర నాగరాజు,కొట్టే రాజశేఖర్,గొల్లపూడి వీరయ్య, బండి మాధవరావు, దామా స్వరూప,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, ఏలూరి రవికుమార్,జెర్రిపోతుల అంజనీ కుమార్, ఆజ్గర్, ఫరీద్ ఖాద్రి,సుగుణ,ప్రతిభారెడ్డి, లక్ష్మీ,శ్రీలత, శివ నాయక్, బండి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కురం రవి ముదిరాజ్ నియామకం

### - పార్టీ బలోపేతమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేస్తా.

**మణుగూరు,జూలై 2(మీడియా టుడే):**

మణుగూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కురం రవి ముదిరాజ్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఎన్నో సంవత్సరాలుగా చూపిన నిబద్ధత, పార్టీ కోసం నిరంతరం పనిచేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించింది. కురం రవి ముదిరాజ్ గతంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో మణుగూరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి ఎన్నికలో పార్టీ విజయానికి కృషి చేస్తూ క్రియాశీల రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. స్థానిక ఎమ్మెల్యేకు, పార్టీ నాయకత్వానికి అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ వచ్చారు. ఈ సందర్భంగా కురం రవి ముదిరాజ్ మాట్లాడుతూ, టీపీసీసీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీని మణుగూరు పట్టణంలో మరింత బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. తనపై విశ్వాసం ఉంచి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, అలాగే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు కురం రవి ముదిరాజ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.



# పోచమ్మ తల్లికి బోనాలు



**రాయికల్-మీడియా టుడే-జూలై 2:**

రాయికల్ పట్టణంలో కుమ్మర శాలివాహన సంఘం ఆద్వర్యంలో గురువారం పెద్ద పోచమ్మ తల్లికి బోనాల వేడుకలు నిర్వహించారు. బెల్లం నైవేద్యంతో కూడిన బోనాలను తలపై మోసుకుంటూ, గొర్రె పొట్టేళ్ళతో ఆలయానికి చేరుకుని పసుపు, కుంకుమ, చీరెలు, సారెలు, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, పంటలకు, పశు సంపదకు ఎలాంటి ఆపదలు రాకుండా పోచమ్మ తల్లి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొత్తపెల్లి గంగారాం, ప్రధానకార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్తపెల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపెట రాజేష్, కార్యవర్గ సభ్యులు గంగాధరి రాజేశం, కొత్తపెల్లి చిన్న గంగారాం, గంగాధరి గంగాధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్


**మంథని జూలై 02 (మీడియా టుడే):**



మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రినీ డిసిహెచ్ఎస్ డాక్టర్ కొండ శ్రీధర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు తప్పకుండా సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతి వార్డు లలో తిరిగి పరిశీలిస్తూ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని సానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా పేషెంట్లు మందులను అందుబాటులో ఉంచుకోవాలని వారికి గుర్తు చేశారు. గత కొంత కాలంగా రక్త పరీక్షల నిమిత్తం 20 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందని దాని గురించి కలెక్టర్ తో మాట్లాడి త్వరితగతిన నిర్ణయం తీసుకొని ప్రజలకు ఉచిత రక్త పరీక్షలను చేయడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో ఆసుపత్రిని పెద్దమొత్తంలో అభివృద్ధి చేసి మంథని ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యాన్ని అందజేస్తామని అన్నారు. ఆయన వెంట డ్యూటీ డాక్టర్ ఆకాంక్ష, హాస్పిటల్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ అమల, అన్ని విభాగాల సిబ్బంది ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది

**జగిత్యాల మీడియా టుడే- జూలై 2**




జగిత్యాల పట్టణం కు చెందిన బొడ్డు సత్యం రావు s/o మల్హల్ రావు యొక్క ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ విక్రయ దస్తవేజు (సేల్ డీడ్) నెంబరు 379/07 గల దస్తవేజు పట్టణంలోని వాణి నగర్ నుండి కొత్త బస్టాండ్ మధ్య గల దారిలో గత నెల జూన్ 8వ తేదీన పోయినది.. దీనికి సంబంధించి జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది.. రిజిస్ట్రేషన్ దస్తావేజులు దొరికిన వారు పట్టణ పోలీస్ స్టేషన్ లో గాని , సంబంధిత యజమానికి గాని అందించగలరు.. యజమాని యొక్క సెల్ నెంబర్ 8341578717

## రైతులు యూరియా యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలి

**మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదు కలెక్టర్ ప్రతి మాసింగ్**

**యూరియా కోసం రైతులు భారీ క్యూ లైన్లు కట్టవలసిన అవసరం లేదు**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2**



మెదక్ జిల్లాలో యూరియా సరఫరా పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్స్ మరియు మార్క్ ఫెడ్ లో 3617 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ కలదన్నారు. ప్రతి మండలంలో రెండు మూడు డీలర్ పాయింట్లు వద్ద యూరియా స్టాక్ అందుబాటులో ఉంచుతున్నాం అని వివరించారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు 53,297 రైతులు 5706 మెట్రిక్ టన్నుల యూరియా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎంపీడీవో కి వినతిపత్రం అందజేత

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 2:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని వెల్మజాల గ్రామానికి చెందిన సింగారం రమేష్ అనే నేను గత 35 సంవత్సరాలుగా వెల్మజాల గ్రామంలో నివాసము ఉంటున్నాను,అమ్మానాన్న తల్లిదండ్రులు చిన్నప్పుడే 25 సంవత్సరాల క్రితమే చనిపోవడం జరిగింది. అప్పటి నుండి మా నానమ్మతో నేను కలిసి ఉండేవాడిని ఆమె కూడా గత 8 సంవత్సరాల క్రితమే ఆమె కూడా చనిపోవడం జరిగింది. నాకు ఉన్న తోడు కూడా నాయనమ్మ చనిపోవడంతో నేను ఒక్కడినే ఒంటరిగా నివాసం చేస్తున్నాను. నేను వికలాంగుడను నాకు ఇల్లు స్థలం ఉన్నది,కాబట్టి వికలాంగుడా నైన నాయందు దయ తలచి వికాలాంగుల కోట కింద అయినా నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని మండల ప్రజా పరిషత్ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## కాలానికి అనుగుణంగా పంట మార్పిడి చేయాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 2:**
రైతులు కాలానికి అనుగుణంగా పంట మార్పిడి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సూచించారు. రాయికల్ మండలం సింగారావుపేట గ్రామంలో 12లక్షల నిధులతో నిర్మిస్తున్న అంగన్వాడీ నూతన భవనం, 10లక్షల నిధులతో నిర్మిస్తున్న మహిళా సమాఖ్య భవనం, 10లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ డ్రైనేజీ పనులకు గురువారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన మారంపల్లి మహేష్, మైతాపూర్ గ్రామానికి చెందిన పాలడుగు స్వప్న అంజయ్య ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. అంగన్వాడి పిల్లలకు యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రితో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్కం జయ కృష్ణమూర్తి, ఆత్మ చైర్మెన్ కాటిపెళ్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ గంగాధర్, ఎంపిఓ సుష్మా, ఏఈ ప్రసాద్, సిడిపిఓ జయప్రద, నాయకులు రమణ రావు, గాజర్లరరవి గౌడ్, సంధ్యారాణి సురేందర్ నాయక్, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, మహేందర్, గన్నె రాజిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి నియామకం; పార్టీ బలోపేతమే లక్ష్యమంటూ వెల్లడి:

**జేడి మల్లంపల్లి జులై 02,(మీడియా టుడే**



మల్లంపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. గతంలో మల్లంపల్లి ఉప సర్పంచ్‌గా సేవలందించిన ఆయన, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిరంతరం శ్రమించారు. గతంలో యూత్ కాంగ్రెస్ ములుగు మండల కార్యదర్శిగా, నియోజకవర్గ అధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తన నియామకానికి పూర్తి సహకారం అందించిన రాష్ట్ర మంత్రి సీతక్కకు, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కు, అలాగే డీసీసీ ప్రెసిడెంట్ అశోక్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అందరినీ కలుపుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని ఆయన ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం సీనియర్ కార్మిక నాయకునికి మాతృవియోగం

### భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



మందడపు శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 327 యూనియన్ సీనియర్ కార్మిక నాయకులు ఖమ్మం,వీరి అమ్మగారు మందడపు స్వరాజ్యం అనారోగ్య కారణంగా మరణించారు.ఖమ్మం నగరం రాపర్తి నగర్ 2 లో వారి ఇంటి వద్దకు వెళ్ళి కీర్తి శేషులు స్వరాజ్యం భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు తెలిచేసిన మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, సీనియర్ నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్, జి శ్రీదేవి, దేవిశెట్టి వెంకటేశ్వర్లు,ఆకుతోట ఉపేందర్, కోరం ఉప్పలయ్య,నాంపల్లి శంకరయ్య మరియు సింహారెడ్డి తదితరులు.అనంతరం వారి కుమారుడు శ్రీనివాస్ కు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## బండారుపల్లిలో కోతుల పట్టివేత

### రంగంలోకి దిగిన కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు



**ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి జూలై02(మీడియా టుడే)**
ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో గత కొంతకాలంగా కోతుల బెడదతో ప్రజలు పడుతున్న ఇబ్బందులకు స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేశారు. గ్రామంలో కోతుల సంచారం తీవ్రం కావడంతో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వారు తక్షణమే స్పందించారు.ప్రజాప్రతినిధుల చొరవ -- బోన్లతో పట్టివేతగ్రామ ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను దృష్టిలో ఉంచుకొని బండారుపల్లి కౌన్సిలర్లు కేశెట్టి నవీన్, పౌడాలా సుష్మిత, సిలివేరు సాంబయ్య, పోరిక రాజు నాయక్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పౌడాలా కిషోర్, రాకేష్ రాజు తదితరులు స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక బోన్లను ఏర్పాటు చేసి కోతులను సురక్షితంగా పట్టుకున్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా కౌన్సిలర్లు, యువజన నాయకులు తీసుకున్న ఈ తక్షణ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.నాయకులపై గ్రామస్తుల ప్రశంశలుప్రజల సమస్యే తమ సమస్యగా భావించి, పిలవగానే స్పందించి కోతుల బెడదను నివారించిన స్థానిక కౌన్సిలర్ల మరియు యూత్ కాంగ్రెస్ నాయకుల తీరుపై బండారుపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు ప్రజాప్రతినిధులకు వెంటనే సమాచారం అందించాలని గ్రామస్తులు నిర్ణయించారు.గ్రామస్తులకు విజ్ఞప్తిఈ సందర్భంగా ప్రజలు కూడా కోతులకు నివాస ప్రాంతాలలో ఆహారం వేయకుండా జాగ్రత్తలు వహించాలని, గ్రామాన్ని కోతుల బెడద నుంచి శాశ్వతంగా కాపాడుకోవడానికి కౌన్సిలర్లకు, నాయకులకు పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేయబడింది

## ఖమ్మం జిల్లాఎం ఆర్ పిఎస్‌టి ఎస్ ముఖ్య కార్య కర్తల సమావేశము

### ముఖ్య అతిథిగా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాశి మోహన్ మాదిగ

### జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు (ఎల్ వి ఆర్ ) మాదిగ




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగరంలోని జడ్పీ మీటింగ్ హాల్లో ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్య కార్యకర్త ల సమావేశం లో జాతీయ ఉపాధ్యక్షు లు ఎల్వీఆర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ముందు గా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.డిమాండ్స్ : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం తక్షణమే అందించాలి.విద్యా రిజర్వేషన్ కార్పొరేట్ విద్యా సంస్థలలో 25 శాతం ఉచిత విద్యను కచ్చితంగా అమలు చేయాలి.-గత ప్రభుత్వం దళిత బందు సగం డబ్బులిచ్చి సగం డబ్బులు ఇవ్వలేదు వాటిని వెంటనే మంజూరు చేయాలి. ఏస్సీ ,స్టీ ఏ,బీసీ ముస్లిం మైనారిటీ ల సబ్ ప్లాన్ నిధులు వెంటనే మంజూరు చేయాలి.రాష్ట్ర వ్యాప్తంగా సమాధులు లేని గ్రామాలలో సమాధులకు స్థలం వెంటనే కేటాయించాలి. ఈ కార్యక్రమములో మాదిగ ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు(ఎం ఈ ఎఫ్ ) కుక్కల శ్రీనివాస్ మరియు మహిళ మండలి జిల్లా అధ్యక్షురాలు మెల్లచెరువు నాగమణి , జిల్లా అధ్యక్షులుహెచ్చువెంకటేశ్వర్లు ,మాట్లాడుతూ విద్యా ,ఉద్యోగ రిజర్వేషన్లు అమలు చేయాలని మున్సిపల్ కార్మికులకు వేతనం పెంచాలని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమములో కుక్కల రాములు, పొట్టపింజర వెంకట రత్నం,మేకల వెంకటేశ్వర్లు,గంధం జగజీవన్ రావు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కరిస ఉపేందర్,ముదిగొండ మండల అధ్యక్షులుకొత్తపల్లినరసింహ,కొత్తగూడెం జిల్లా ఇంచార్జీ లంక బాబురావు,చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు,జిల్లా నాయకులు కంభంపాటి రాజా రత్నం,చిరమర్తి దుర్గా ప్రసాద్ రిటైర్డ్ ఉద్యోగులు సంఘం జిల్లా అధ్యక్షులు శనగల వీరస్వామి రఘునాథ పాలెం మండల అధ్యక్షులు రామారావు ,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ACB)కి ఒక వినయపూర్వక విజ్ఞప్తి

### వి. రవికృష్ణ - సామాజిక కార్యకర్త, న్యాయవాది





**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 02:**
ఇటీవల తెలంగాణ ాాజదీ వరుసగా ఆదాయానికి మించిన ఆస్తుల (Disproportionate Assets) కేసులు నమోదు చేస్తూ, భారీ మొత్తంలో నగదు, బంగారం, వజ్రాలు, భూములు, ఫ్లాట్లు, వాహనాలు తదితర ఆస్తులను గుర్తిస్తోంది. శామీర్‌పేట్ తహసీల్దార్ కేసుతో పాటు తాజాగా మరికొన్ని ణాా కేసులపై కూడా దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, ఆస్తులు బయటపడ్డాయనే దానితోనే దర్యాప్తు ముగియకూడదు. ప్రధానంగా ఈ ప్రశ్నలకు సమాధానం కనుగొనాలి:1. ఈ అక్రమ సంపదకు మూలం ఏమిటి?2. లంచాలు ఇచ్చిన వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు ఎవరు?3. ప్రభుత్వ అనుమతులు, భూ వ్యవహారాలు లేదా ఇతర అధికారిక నిర్ణయాల ద్వారా ఎవరు అక్రమ లాభాలు పొందారు?4. బినామీ పేర్లలో ఆస్తులు కొనుగోలు చేశారా? అయితే ఆ బినామీలు ఎవరు?లంచం తీసుకున్న అధికారిపై మాత్రమే చర్యలు తీసుకుంటే అవినీతి వ్యవస్థ పూర్తిగా నిర్మూలించబడదు. లంచం ఇచ్చినవారు, అక్రమ డబ్బు సమకూర్చినవారు, బినామీలు, సహకరించిన వారిని కూడా చట్టం ముందు నిలబెట్టినప్పుడే అవినీతికి అడ్డుకట్ట పడుతుంది.అందువల్ల ప్రతి ణాా కేసులో "ఖీశీశ్రీశ్రీశీష్ట్రవ వీశీఅవఎ ఱ్ఖుఅశ్రీ" సూత్రాన్ని అనుసరిస్తూ అక్రమ ఆదాయం ఎక్కడి నుంచి వచ్చిందో, ఎవరి నుంచి వచ్చిందో, ఎవరెవరు లబ్ధి పొందారో సమగ్రంగా దర్యాప్తు చేసి, అందరిపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ాాజదీను వినయపూర్వకంగా కోరుతున్నాను.అవినీతి నిర్మూలన అంటే కేవలం అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవడం కాదు... ఆ అక్రమ సంపద వెనుక ఉన్న మొత్తం అవినీతి నెట్‌వర్క్‌ను బయటపెట్టడం.

## కుళ్లిన చేపలు, రొయ్యల అక్రమ నిల్వ: నలుగురు నిందితుల అరెస్ట్

### నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు

### అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్, హైదరాబాద్ సిటీ



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 02:**
కుళ్లిన చేపలు, రొయ్యల అక్రమ నిల్వ: నలుగురు నిందితుల అరెస్ట్. మంగళహాట్ పరిధిలో టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసుల సంయుక్త దాడులు రూ. 90 వేల విలువైన నిల్వలు, సోడియం బైకార్బోనేట్ పౌడర్ స్వాధీనం. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తూ, కుళ్లిన చేపలు మరియు రొయ్యలను రసాయనాలతో నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఒక ముఠాను కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ గోల్కొండ బృందం, మంగళహాట్ పోలీసులతో కలిసి మంగళవారం రట్టు చేసింది. మంగళహాట్ పరిధిలోని మాచిపురా బైరక్ వద్ద గల "తార ఫిషరీస్" దుకాణంపై నిర్వహించిన ఈ ఆకస్మిక దాడుల్లో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో అరెస్టయిన నిందితులను శంకర్ సింగ్ (24, దుకాణ యజమాని), మాన్ సింగ్ (32, మార్కెటింగ్ సహాయకుడు), గులాబ్ సింగ్ (36, కార్మికుడు), రోహిత్ సింగ్ (31, దుకాణాన్ని అద్దెకు ఇచ్చిన వ్యక్తి)గా గుర్తించారు. నిందితుల నుంచి సుమారు రూ. 90,000 విలువైన 100 కిలోల పాడైపోయిన రొయ్యలు, 162 కిలోల వివిధ రకాల చేపలు (సాల్మన్, మారుల్), 6 బస్తాల ఉప్పు మరియు 10 కిలోల సోడియం బైకార్బోనేట్ పౌడర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాల ప్రకారం, ప్రధాన నిందితుడు శంకర్ సింగ్ బేగంబజార్ మార్కెట్ నుండి తక్కువ ధరకే చేపలు, రొయ్యలను కొనుగోలు చేసేవాడు. జనావాసాల మధ్య ఉన్న తన దుకాణంలో ఏమాత్రం పరిశుభ్రత లేకుండా, కుళ్లిపోకుండా ఉండేందుకు మరియు దుర్వాసన రాకుండా నిరోధించడానికి సోడియం పౌడర్‌ను ఉపయోగించేవాడు. వీటిని ప్లాస్టిక్ టబ్బులు, డీప్ ఫ్రీజర్లలో నిల్వ ఉంచి, తాజా చేపలుగా భ్రమింపజేస్తూ శుభకార్యాలకు, ఈవెంట్లకు మరియు హోటళ్లకు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టి లాభాలు గడిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఇలాంటి నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అధికారులు హెచ్చరించారు. పక్కా సమాచారంతో పోలీసులు ఈ సంయుక్త దాడి నిర్వహించి నిందితులను పట్టుకున్నారు.ఈ ఆపరేషన్ హైదరాబాద్ సిటీ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు పర్యవేక్షణలో, గోల్కొండ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్. వెంకటేష్, మంగళహాట్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర, సబ్-ఇన్‌స్పెక్టర్లు కె. వెంకటరమణ, ఎన్. నవీన్, ఆంజనేయులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.

## శాలి గౌరారం తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోందా

### భూ అక్రమణదారులకు అండ... సామాన్య రైతులకు చుక్కలు చూపుతున్నారనే ఆరోపణలు

### లంచం ఇస్తేనే ఫైల్ కదులుతుందా?... జిల్లా కలెక్టర్, ఆర్డీవో ఆదేశాలకూ విలువ లేదా?



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 02:**
నల్లగొండ జిల్లా శాలి గౌరారం తహసీల్దార్ కార్యాలయం ప్రస్తుతం అవినీతి, అక్రమాలు, లంచాల ఆరోపణలకు కేంద్రబిందువుగా మారిందని మండల వ్యాప్తంగా ప్రజలు, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన రెవెన్యూ కార్యాలయం కొందరు భూ అక్రమణదారులకు రక్షణ కవచంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో ప్రభుత్వ భూములు భూ ఆక్రమణ దారుల చేతుల్లో ఉన్నా వారివద్ద ముడుపులు తీసుకొని చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నారు.గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లిన ఎమ్మార్వో అనంతరం.. తహసీల్దార్ కార్యాలయంలో.. ఓ ముఖ్య అధికారి భూ వివాదాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తూ, నిజమైన రైతుల కంటే అక్రమ పట్టాదారులకే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మండలంలోని అనేక గ్రామాల్లో వాస్తవంగా భూమిని సాగు చేస్తున్న రైతుల పేర్లు రికార్డుల్లో లేకపోగా, భూమి కబ్జాలో లేని కొందరి పేర్లపై పట్టాలు కొనసాగుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తున్నారని వారు చెబుతున్నారు."లంచం ఇస్తేనే పని... లేకపోతే నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సిందే" అనే పరిస్థితి నెలకొన్నదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ పట్టాలు కలిగిన వారి వద్ద భారీ మొత్తంలో లంచాలు తీసుకుని, నిజమైన భూ హక్కుదారుల వద్ద పదిగుంటల భూమి కి పదిలక్షల రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలు, సూచనలను సైతం పట్టించుకోకుండా తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఎమ్మార్వోపై కూడా ప్రభావం చూపుతూ, కార్యాలయంలో తాను చెప్పిందే తుది నిర్ణయంగా అమలు అవుతోందనే వాదనలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.ఈ పరిస్థితులతో మండల వ్యాప్తంగా రైతులు, బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎక్కడ ఫిర్యాదు చేసినా స్పందన లేక న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల ప్రజల డిమాండ్లు:- శాలి గౌరారం తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న అవినీతి వ్యవహారాలపై జిల్లా స్థాయి ప్రత్యేక విచారణ చేపట్టాలి.- మండలంలోని అన్ని గ్రామాల భూ రికార్డులు, పట్టాలపై సమగ్ర పరిశీలన నిర్వహించాలి.- అక్రమ పట్టాలు, భూ అక్రమాలకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.- నిజమైన భూమి హక్కుదారులకు వెంటనే న్యాయం చేయాలి.- రెవెన్యూ కార్యాలయంలో పారదర్శక పరిపాలనను అమలు చేసి రైతుల విశ్వాసాన్ని పునరుద్ధరించాలి.శాలి గౌరారం రెవెన్యూ కార్యాలయంపై వస్తున్న ఈ ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి స్వతంత్ర విచారణకు ఆదేశించి, వాస్తవాలను వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నాణ్యమైన వైద్య సేవలపై ఆరా - విధుల్లో నిర్లక్ష్యం సహించం**

**- రోగులకు సకాలంలో సేవలు అందించాలని ఆదేశం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జులై 2(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధుల నిర్వహణపై ఆరా తీశారు. సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారనే వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రసూతి వార్డు, జనరల్ వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకున్నారు. మూడు షిఫ్టుల్లో వైద్య సేవలు అందిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎం. రాధామోహన్, డీసీఎస్ఆర్ఎంఓ సీతారాం, ఆర్ఎంఓ చైతన్య, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ బిల్డదాన్-2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**మహతి, కృత్తిక, రాజేష్ ఆశీష్ లు సంయుక్తంగా రూపొందించిన**

**ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపిక**

**కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్ నగేష్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2**
వికసిత్ భారత్ బిల్డదాన్ -2025 రాష్ట్రస్థాయి కాంపిటీషన్ లో ఆన్లైన్ లో నిర్వహించగా తెలంగాణ రాష్ట్రం నుండి మూడు ప్రాజెక్టులు జాతీయ స్థాయికి ఎంపిక చేయగా అందులో ఒక ప్రాజెక్టు మన జిల్లా లోని గీతా స్కూల్ తూప్రాన్ విద్యార్థులు మహతి కృత్తిక రాజేష్ ఆశీష్ లు సంయుక్తంగా రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయికి ఎంపికైె నందున గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థులను అదనపు కలెక్టర్ నగేష్ అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిభావంతులైన విద్యార్థుల వారి అపూర్వ మేధాశక్తి వెలకట్టలేనిది అన్నారుప్రతిభా పాటవాలకు పదును పెట్టి ఆన్లైన్లో ప్రాజెక్టు తయారు చేసి జాతీయస్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. వీరికి 25వేల నగదు పురస్కారం అందజేయబడుతుందన్నారు ఇదే స్ఫూర్తితో మిగతా విద్యార్థులు జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, సివిల్ సప్లై అధికారులు నిత్యానందం, జగదీశ్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శనమూర్తి జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మరియు ఉపాధ్యాయులు రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**-వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు ని పోలీసులు అరెస్టు చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.సవాళ్లు విసిరింది కాంగ్రెస్ నాయకులే. మేము బహిరంగ చర్చకు సిద్ధమని ముందే ప్రకటించాం.కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం వెంటనే మానుకోవాలి.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదు. ప్రజల డబ్బు ఎలా ఖర్చవుతోంది, ప్రభుత్వ నిర్ణయాలపై వివరణ అడగడం ప్రతిపక్షం బాధ్యత.ఆ బాధ్యతను నిర్వర్తించడానికి వెళ్లిన హరీష్ రావు ని అరెస్ట్ చేయడం అత్యంత దురదృష్టకరం.ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పోలీసులను అడ్డం పెట్టుకోవాల్సిన అవసరం లేదు. చర్చకు వచ్చి ఆధారాలతో సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు.

## పలువురి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి/గణపురం /మొగుళ్ళపల్లి/రేగొండ మీడియా టుడే జూలై 02**
భూపాలపల్లి నియోజకవర్గంలో గురువారం వివిధ వివాహ మందిరాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావువివాహ వేడుకల వివరాలు గణపురం మండల కేంద్రంలోని పెండేలా కవిత సమ్మయ్య కుమార్తె వివాహానికి హాజరైనారు. ఎల్లారెడ్డిపల్లి కె.ఎస్.ఆర్ గార్డెన్లో జరిగిన మొగుళ్లపల్లి మండలం బద్దం పల్లి గ్రామానికి చెందిన బద్దం తిరుపతిరెడ్డి కుమారుడి వివాహానికి హాజరైనారు. రేగొండ మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఎన్ గార్డెన్లో జరిగిన చిట్యాల మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన మూలశంకర్ గౌడ్ కుమారుడి వివాహానికి హాజరైనారు.చెల్పూర్ గ్రామంలోని లక్కం జయచంద్ర గార్డెన్లో జరిగిన గొర్లవీడు గ్రామానికి చెందిన వేల్పుల శంకర్ కుమార్తె వివాహానికి హాజరైనారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేగొండ రైతు వేదికలో రేగొండ, గోరుకొత్తపల్లి మండలాల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి / రేగొండ మీడియా టుడే జూలై 2**
రేగొండ రైతు వేదికలో ఈరోజు రేగొండ, గోరుకొత్తపల్లి మండలాలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ 14,72,000 రూపాయల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్.ఓ.సీ ( లేటర్ ఆఫ్ క్రెడిట్ ) వంటి పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి త్వరితగతిన అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే భూపాలపల్లి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకొస్తున్నామని, చిట్యాల మండల ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా ఆధునిక వైద్య సేవలు, అవసరమైన సౌకర్యాలు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.భూపాలపల్లి జిల్లా కేంద్ర ఆసుపత్రి తెలంగాణతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు అత్యవసర వైద్య సేవలు అవసరమైన రోగులకు ఎంతో ఉపయోగకరంగా మారింది అని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు, అన్ని విభాగాల సౌకర్యాలు స్థానికంగానే అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ విజన్ రావు , సంబంధిత తహసీల్దార్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## మాన్సూన్ పై ముందస్తు పటిష్ట కార్యచరణ రూపొందించాలి

**అంటు వ్యాధులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి**

**జిల్లాలో శానిటేషన్ ఆక్టివిటీ పగడ్బందీగా అమలు కావాలి**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2**
మాన్సూన్ ముందస్తు పటిష్ట కార్యచరణ రూపొందించాలని,అంటు వ్యాధులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగాఉండాలని,మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజారోగ్య పరిరక్షణ మనందరి కర్తవ్యం. వైద్య ఆరోగ్య, పంచాయతీ శాఖ అధికారుల సమన్వయంతోనే సాధ్యపడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ , అధికారులతో పరిసరాల పరిశుభ్రత వ్యాధుల నిర్మూలనే.ధ్యేయంగా సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని వాతావరణం మారినప్పుడల్లా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ తో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అలెర్ట్ గా వుండాలని అన్నారు., ఈ నాలుగు నెలలు మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని , సూచించారు. డెంగ్యూ పట్ల ప్రజల్లో ఉన్న భయాలను దూరం చేయాలని , నిరంతరం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని, తెలిపారు. మురికి కాల్వలు లేకుండా చూడాలని , దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడాలని , డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు ముఖ్యంగా శానిటేషన్ డ్రైవ్ పర్ఫెక్ట్ గా చేయాలని, ప్రజలకు వ్యాధులు రాకుండా కాపాడాలని, వ్యాధులు వస్తే నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తక్షణమే చికిత్స అందించాలని , తెలిపారు. డాక్టర్లు ప్రజలకు అందుబాటులో వుండాలని , ఆహారం, శుభ్రమైన మంచినీరు , వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన , నివారణ మరియు చికిత్సలను ఆలస్యం లేకుండా చేయాలని , వెల్లడించారు. జూలై 13 నాడు నేషనల్ డీ వార్మింగ్ ప్రోగ్రాం ( జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ) సంధర్భంగా ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, . చెప్పారు.లైన్ డిపార్ట్మెంట్స్ కలిసి ప్రోగ్రాం సక్సెస్ చేయాలని , మాపప్ ప్రోగ్రాం 20 నాడు నిర్వహించాలని .తెలిపారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని , మందులను , వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.ప్రజారోగ్య పరిరక్షణకు. వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, సమిష్టి కృషితో పటిష్ట ప్రణాళికతో ముందు చూపుతో వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ , డి.సి.హెచ్.ఎస్. డా. శివ దయాళ్, జిల్లా విద్యా శాఖాధికారి, రాజు, డి.డబ్ల్యు.ఓ, హేమ భార్గవి ,డి.పి.ఓ, యాదయ్య, డి.పి.అర్.ఓ, రామచంద్ర రాజు, డిప్యుటీ డి.ఎం.హెచ్.ఓ డా,సృజన , డా.జయమాలిని,ప్రోగ్రాం అధికారులు డా.నవ్య , డా.హరి ప్రసాద్ , డా.జయశ్రీ, నర్సాపూర్, తూప్రాన్ , రామాయణం పేట్ , మెదక్ మునిసిపల్ కమిషనర్లు , పి.హెచ్.సి.మెడికల్ ఆదిసర్లు, ఎం.ఎల్.ఎ వాచ్.పి.లుసూపర్వైజర్లు ఎంపీలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ బాధితుడిని పరామర్శించిన కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2**
మెదక్ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన వనబోయిన. శ్రీకాంత్ ఇటీవల గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై గాయపడ్డాడు.మెదక్ పట్టణం లోని జేమ్ కేర్ హాస్పిటల్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి గురువారం జేమ్ కేర్ ఆస్పత్రికి చేరుకుని శ్రీకాంత్‌ను పరామర్శించారు.అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన అన్ని వైద్య సేవలు అందించాలని కోరారు. మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం శ్రీకాంత్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్య రెడ్డి, జానకంపల్లి,చిట్యాల మాజీ సర్పంచ్ లు సంగమేశ్వర్, వెంకటేశం,బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు గంజి నవీన్,నాయకులు సిద్ధిరాములు, చంద్రమోహన్ గౌడ్, తలారి సంతు, వడ్ల నాగరాజు సాయి తదితరులు ఉన్నారు.

## అధికారుల దీక్షకు బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘీభావం.

**మణుగూరు,జులై 2(మీడియా టుడే):**
సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో గురువారం దీక్ష శిబిరాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న అధికారులకు సంఘీభావం ప్రకటించిన అసోసియేషన్ నాయకులు, అధికారుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం వరకు బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ మణుగూరు ఏరియా కమిటీ, సెంట్రల్ కమిటీ సభ్యులు, మణుగూరు ఏరియాకు చెందిన బీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## బాసర ఆలయ దొంగతనం కేసును ఛేదించిన నిర్మల్ పోలీస్. వెండి కిరీటం స్వాధీనం

**- సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్థులు తప్పించుకోలేరు జిల్లా ఎస్పీ.**




**బాసర జులై 02 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
బాసర జ్ఞాన సరస్వతి ఆలయ సముదాయంలో ఉన్న మహంకాళి గుడిలో జూన్ 22, 2026 న రాత్రి దొంగతనం జరిగింది. దొంగలు ఆలయ తాళాలు పగలగొట్టి అమ్మవారి వెండి కిరీటాన్ని హుండీని ఎత్తుకెళ్లారు.ఈ సందర్భంగా బాసర ఎస్సై కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ అధికారి జానకి షర్మిల ఆధ్వర్యంలో దొంగలను పట్టుకోవడానికి ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నాందేడ్, ధర్మాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్ వివిధ ప్రాంతాలలో సాంకేతిక ఆధారాల సహాయంతో ఛేదించారు. సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ ఫోన్ సిగ్నల్స్, ఇతర సాంకేతిక సమాచారాన్ని విశ్లేషించి నిందితుడి ఆచూకీని గుర్తించారు.విశ్వసనీయ నుంచి అందిన సమాచారం మేరకు నిజామాబాద్ పట్టణంకు చెందిన కోడామ ఆనంద్ సహకారంతో దొంగలు పల్లపు ఏడుకొండలు,గైని కిరణ్ అలియాస్ రమకృష్ణ కలసి వెండి కిరీటం అమ్మడానికి మహారాష్ట్రలోని నాందేడ్ కు వెళ్ళడానికి గురువారం నాగర్ సోల్ రైల్లో ఎక్కి ప్రయాణిస్తున్న క్రమంలో బాసర పోలీసులు బాసర రైల్వే స్టేషన్ లో ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారు వద్ద నుంచి 1కిలో 220 గ్రాముల వెండి కిరీటం దానితో పాటు 260 గ్రాముల వెండి పట్టీఒక స్మార్ట్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ అధికారి జానకి షర్మిల విలేకర్ సమావేశంలో వెల్లడించారు.వీరు ఎక్కువగా రైల్వే సౌకర్యం ఎక్కడ ఉంటుందో ఆ ప్రాంతాలలో ఆలయాలు గుర్తించి దొంగతనాలు చేస్తూ ఉంటారని తెలిపారు.పల్లపు ఏడుకొండలు 25 దొంగతనాలు కేసులు ఉన్నాయని వాటితో పాటు గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ పై 20 దొంగతనాలు కేసులు ఉన్నాయని ఎస్పీ అన్నారు.పల్లపు ఏడుకొండలు,గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ మహారాష్ట్ర లో ఉన్న సోలాపూర్ దొంగతనం చేసిన సొత్తును తీసుకొని దాచిపెట్టినందుకుకోడామ ఆనంద్ కూడా అరెస్ట్ చేశామని తెలిపారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన ముధోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. దీపక్, నిర్మల్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ ఖాలీద్, పోలీస్ కానిస్టేబుళ్లు భీమేష్, మోహన్, నరేందర్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ జగన్ సింగ్, పోలీస్ కానిస్టేబుల్ తిరుపతి, హోంగార్డ్ సతీష్‌లను అభినందించి రివార్డులు ప్రకటించారు.భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన భద్రత కల్పించాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో నేరాల నియంత్రణకు పోలీసు శాఖ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు. సీసీటీవీ కెమెరాలు, డిజిటల్ ఆధారాలు, సాంకేతిక విశ్లేషణ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా నేరస్థులను త్వరగా గుర్తించి అరెస్టు చేస్తున్నామని చెప్పారు.దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడే వారు ఎంత తెలివిగా తప్పించుకోవాలని ప్రయత్నించినా సాంకేతిక ఆధారాల సహాయంతో వారిని గుర్తించి చట్టం ముందు నిలబెడతామని ఎస్పీ హెచ్చరించారు. నేరాలకు పాల్పడకుండా చట్టాన్ని గౌరవించి బాధ్యతాయుతంగా జీవించాలని ప్రజలకు, యువతకు సూచించారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**ప్రైవేట్ ఆసుపత్రుల ఆకస్మిక “**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 2**
జిల్లాలో నిబంధనలు అతిక్రమిస్తే ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవు జిల్లా కేంద్రంలో గురువారం ప్రవేట్ ఆసుపత్రుల ఆకస్మికతనికి నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్.మేద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,సాయి రత్న హాస్పిటల్ తనిఖీలు చేశారు. ఈ ఆసుపత్రులలో ఫైర్ సేఫ్టీ అనుమతులు,కాలుష్య నియంత్రణ బోర్డు ధ్రువపత్రాలు,బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు.రోగులకుఅందుబాటులో ఉండాల్సిన ధరల పట్టికలు ఇతర చట్టబద్ధ పత్రాలను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా ఆసుపత్రి యజమాన్యాలకు నిబంధనల ప్రకారం అన్ని ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని ,రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులను సూచించారు.అల్ట్రాసౌండ్ మిషన్ లను రికార్డులను కేస్ షీట్లను పరిశీలించారు. ఆస్పత్రులలోనార్మల్ డెలివరీలకు ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి ఇన్చార్జి డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉండటం శిక్షార్హం

## జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి



నిజామాబాదు జులై 2 (మీడియా టుడే ప్రతినిధి): ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950 లోని నిబంధనల ప్రకారం, ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉండటం, తప్పుడు సమాచారం ఇవ్వడం శిక్షార్హమైన నేరాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం ఏ వ్యక్తి కూడా ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో తన పేరును నమోదు చేసుకోవడానికి చట్టపరంగా అర్హుడు కాదని స్పష్టం చేశారు. సెక్షన్ 18 ప్రకారం ఏ వ్యక్తి కూడా ఏ ఒక్క నియోజకవర్గంలోనైనా ఒకసారి కంటే ఎక్కువ ఓటరుగా నమోదు చేసుకోకూడదని సూచించారు. సెక్షన్ 31 ప్రకారం ఓటర్ల జాబితా తయారీ, సవరణ, పేర్ల నమోదు లేదా తొలగింపుల సమయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని, లిఖితపూర్వక డిక్లరేషన్‌ను సమర్పిస్తే, అది తీవ్రమైన నేరంగా పరిగణించ బడుతుందని అన్నారు. అటువంటి వారికి ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, లేదా జరిమానా, లేదా ఈ రెండూ విధించబడతాయని తెలిపారు. ఓటర్లందరూ ఈ చట్టపరమైన నిబంధనలను విధిగా పాటించాలని, ఎవరికైనా ఒకటి కంటే ఎక్కువ ఓట్లు లేదా వేర్వేరు ప్రాంతాలలో ఓట్లు ఉన్నట్లయితే, వెంటనే ఫారమ్-7 (ఫీశీతీఎ-7) ద్వారా అదనపు ఓట్లను తొలగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# సర్ ప్రక్రియ సజావుగా కొనసాగాలి

## సబ్ కలెక్టర్ ఉమా హారతి



నారాయణఖేడ్, జూలై 2: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (SIR--2026) ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి సూచించారు. గురువారం కంగ్టి మండల కేంద్రంలో కొనసాగుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన సబ్ కలెక్టర్, ప్రతి అర్హ ఓటరు ూ×= ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. అవసరమైన వివరాలను సక్రమంగా నమోదు చేసి, దరఖాస్తు ఫారాలను పూర్తిగా నింపి సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, వారికి సహకారం అందించాలని బీఎల్‌ఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల తహసీల్దార్ గంగాభవాని, బీఎల్‌ఓలు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో నీరు నిండకుండా తగు చర్యలు తీసుకోవాలి

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాదు జులై 2 (మీడియా టుడే ప్రతినిధి): వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో గత రెండు రోజులుగా వర్షాలు ప్రారంభమయ్యాయని, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నగరవాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రధానంగా శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్ర పరచాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిండకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్నతాధికారులతో పాటు సంబంధిత విభాగాధిపతులు సిబ్బందితో సమాచారం తెలుసుకుంటూ ముందుకెళ్లాలని చెప్పారు. నాలాలు సరిగా లేనిచోట ముంపు సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అధిక వర్షపాతం నమోదైనప్పుడు నాలాలు వెంటనే శుభ్రం చేయాలన్నారు. నీరు నిండిన చోట తోడేందుకు భారీ మోటార్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అవసరమైతే ప్రత్యేక బృందాన్ని సిద్ధంగా ఉంచాలన్నారు.

# కాపాస్ కాంతి పథకం కింద రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు

### మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ



మీడియా టుడే ఎర్రుపాలెం: కాపాస్ కాంతి అధిక పత్తి ఉత్పాదకత పథకం కింద రైతులకు ఉచితంగా పత్తి విత్తనాలు పంపిణీ చేయుటకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రుపాలెం మండలం రైతు సోదరులకు జాతియ ఆహార భద్రత పథకం (2026- 27 )ద్వారా అధిక సాంద్రత సాగు విధానం (హెచ్డి పిఎస్) దగ్గర సాలు (సిఎస్) పద్ధతి మరియు సమగ్ర పంట యాజమాన్యం (ఐ సి ఎం) సాగు పద్ధతుల ద్వారా పత్తి ఉత్పాదకతను పెంచాలనే లక్ష్యంతో రైతులకు పత్తి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్మించింది అని ఆయన తెలిపారు. అధిక సాంద్రత సాగు విధానం (హెచ్ డి పి ఎస్) లో ఒక ఎకరాకు ఆరు ప్యాకెట్లు 90ఇ 15 సెంటీమీటర్ దూరంతో వేసుకోవాల్సి ఉంటుందన్నారు. అదే దగ్గర సాలు పద్ధతులు అయితే( సి ఎస్) ఒక ఎకరాకు 4 ప్యాకెట్లు, 90ఇ 30 సెంటీమీటర్ దూరంతో వేసుకోవాలి. సమగ్ర పంట యాజమాన్యం పద్ధతి ప్రకారం ఐ సి ఎం సాగు విధానాలు ఒక ఎకరాకు సుమారు రెండు ప్యాకెట్లను 90ఇ 60 సెంటీమీటర్ దూరంతో వేసుకోవడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చునని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులు పట్టాదారు పాస్బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విత్తన అధికారుల్ని సంప్రదించాలన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 2.5 ఎకరాల వరకు ఉచితంగా పత్తి విత్తనాలు అందించడం జరుగుతుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మండల రైతు సోదరులను ఆయన కోరారు

# తెలంగాణ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని సందర్శించిన ఇండోనేషియా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం



మెదక్ మీడియా టుడే జూలై 2

ఆహార భద్రత, వ్యవసాయ స్వయం సమృద్ధి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు భారత పర్యటనలో భాగంగా ఇండోనేషియా దేశానికి చెందిన నలుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ వ్యవసాయ సంచాలకుల కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం తెలంగాణ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా. బి. గోపీ ఐఏఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగం పురోగతి, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయంలో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ (టీజీఎస్‌డీసీ) అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి, పంపిణీపై వివరించగా, తెలంగాణ రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ (టీజీఎస్‌ఎస్‌ఓసీఏ) అధికారులు విత్తన ధృవీకరణ, నాణ్యత నియంత్రణ ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా, రైతు బీమా, ప్రకృతి వ్యవసాయం, నేల ఆరోగ్య నిర్వహణ, వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ డ్రోన్ల వినియోగం, జాతీయ ఆహార భద్రతా మిషన్, పప్పుధాన్యాల అభివృద్ధి కార్యక్రమం, నూనెగింజల ఉత్పత్తి ప్రోత్సాహక పథకం, డిజిటల్ క్రాప్ సర్వే, అగ్రి స్టాక్ (ఫార్మర్ రిజిస్ట్రీ), యూరియా బుకింగ్ యాప్, ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఓఎల్ఎంఎస్), రైతు వేదికలు, రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ వంటి వినూత్న కార్యక్రమాల అమలు, వాటి ప్రయోజనాలను అధికారులు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న రైతు కేంద్రిత, పారదర్శక, సాంకేతిక ఆధారిత కార్యక్రమాలను ఇండోనేషియా ప్రతినిధి బృందం అభినందించింది. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వంటి రైతు భరోసా రైతు బీమా యూరియా యాప్ సహజ వ్యవసాయం వంటి పథకాలపై ప్రశంసించారు ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, ఆహార భద్రత, రైతుల సామర్థ్యాభివృద్ధి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధి అంశాలపై ఇరు పక్షాలు విస్తృతంగా చర్చించాయి. ఈ సమావేశంలో ఇండోనేషియా ప్రతినిధి బృందం తరఫున ప్రతినిధి బృందం సమన్వయకర్త, ఇండోనేషియా ఉన్నత విద్య, శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిశోధన & అభివృద్ధి డైరెక్టరేట్ జనరల్ కార్యదర్శి ప్రొఫెసర్ జునైది ఖోటిబ్, ఇండోనేషియా డిఫెన్స్ యూనివర్సిటీకి చెందిన డా. పుంగ్కి ధర్మ సపుత్ర, ఇండోనేషియా స్టేట్ సెక్రటేరియట్‌కు చెందిన మస్తికా, అలాగే న్యూఢిల్లీలోని ఇండోనేషియా రాయబార కార్యాలయ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ అటాషే ప్రొఫెసర్ ఫువాద్ పాల్గొన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ తరఫున డైరెక్టర్ డా. బి. గోపీ ఐఏఎస్ తో పాటు శాఖ ఉన్నతాధికారులు, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ అధికారులు, తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

### పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి

### డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం నార్సింగి పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ, స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, వాటి పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఐ స్రుజనకు సూచించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షిస్తూ ట్రాఫిక్ నియంత్రణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ప్రధాన కూడళ్లు, వ్యాపార ప్రాంతాలు, ఇతర కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను వెంటనే నమోదు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శక పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీలో రామాయంపేట్ సీఐ సైదా, ఎస్ఐ సృజనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత.. నిందితుడి అరెస్ట్

### రూ. ఒక లక్ష 19 వేల విలువైన 2.038 కిలోల గంజాయి స్వాధీనం

### - ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్ సీజ్



వరంగల్ జిల్లా బ్యూరో , జూలై2,మీడియా టుడే.

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఖానాపురం మండలం పోలీసులు చేపడుతున్న కట్టుదిట్టమైన తనిఖీల్లో మరో కీలక విజయం సాధించారు. సాధారణ వాహనాల తనిఖీల సందర్భంగా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి భారీ మొత్తంలో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 1న మధ్యాహ్నం సుమారు 2:45 గంటలకు ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి 2.038 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.1,01,900గా అంచనా వేశారు. అదే సమయంలో నిందితుడి వద్ద ఉన్న ఒక మొబైల్ ఫోన్తో పాటు హెచ్ఎఫ్ డీలక్స్ ప్రో ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుడు మాలోత్ కళ్యాణ్ (23), తండ్రి రమేష్, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం తిరుమలగండి గ్రామ పంచాయతీ పరిధిలోని పుట్టలభూపతి తండాకు చెందిన ప్రభుత్వ ఉద్యోగిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై ఖానాపురం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 112/2026గా ఎన్డీపీఎస్ చట్టంలోని 8(సి), 20(బి)(ఙఙ)(బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మధ్యవర్తుల సమక్షంలో నిందితుడి వాంగ్మూలాన్ని నమోదు చేసి, చట్టపరమైన అన్ని నిబంధనలు పాటిస్తూ అరెస్ట్ చేసిన అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం అతడిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఖానాపురం పోలీసులు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని తెలిపారు.

# మెదక్ జిల్లా చరిత్రలో రికార్డు స్థాయి ధాన్యం కొనుగోలు

### జిల్లాలో జొన్నలు కొనుగోలు చేస్తాం - జిల్లాలో సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్లు

### ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2

గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు విజయవంతం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..మెదక్ జిల్లా చరిత్రలో జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసామన్నారు. సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1.08 లక్షల మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని,జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు.రైతుల అకౌంట్లలో రూ.1005.66 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. 1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి ఏప్రిల్ 08 న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 27వ తేదీకి పూర్తి చేశామన్నారు.జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ -305, ఐకేపీ-185, డీసీఎంఎస్- 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు.జొన్నలు కొనుగోలు చేస్తాం జిల్లాలో జొన్న రైతులు ఎలాంటి ఆందోళన గురి కావద్దని, జొన్నల కొనుగోళ్ల గురించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. శుభంగా ఉన్న జొన్నల్ని కొరడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3609 రైతుల నుండి 6347 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానందరెడ్డి, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సీఎంకు వినతి.



మణుగూరు/హైదరాబాద్,జూలై 2(మీడియా టుడే):

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి ఐటీడీఏ పరిధిలోని గ్రామాల్లో మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని,ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంత్రి సీతక్క, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు లతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, సాగునీరు, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే ఐటీడీఏ పరిధిలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు అదనపు నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఇందిరా మహిళా శక్తి, మహిళా సాధికారత, స్వయం ఉపాధి, రైతు సంక్షేమం, సామాజిక భద్రత తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాసంస్థల బలోపేతం, వైద్య సేవల విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని, అదనపు నిధుల కేటాయింపు, మౌలిక వసతుల విస్తరణ, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఓటర్ల నమోదు తీరును పరిశీలించిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే, జూలై 02 :



ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామంలో సర్ ఓటరు నమోదు ప్రక్రియను మానకొండూర్ శాసనసభ్యుడు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. గురువారం గ్రామాన్ని సందర్శించినప్పుడు సర్ నమోదు తీరును పరిశీలించడమే కాకుండా ఈ సందర్భంగా ఎదురవుతున్న సమస్యల గురించి ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు వూట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర మండలం గురుకొండ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం దేవరకద్ర మండలంలోని గురుకొండ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్.) కింద కొనసాగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్న ఉపాధి కూలీలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో గుంతను ఎంత లోతుగా తవ్వుతున్నారు, ఒక్కో కార్మికుడు రోజుకు ఎన్ని గుంతలు తవ్వుతున్నారు, వారికి క్రమం తప్పకుండా పని లభిస్తోందా లేదా, అనే విషయాలను వారికి అడిగి తెలుసుకున్నారు. అలాగే కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా అనే అంశాలపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించడంతో పాటు కార్మికులకు ప్రభుత్వం నిర్దేశించిన అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎం.పి.డి.ఓ, తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొలనుపాక గ్రామంలో బహు నీది షూటింగ్ సందడి



మీడియా టుడే, జూలై 02/ఆలేరు ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బహునిది షూటింగ్ సందడి గురువారం సోమేశ్వర ఆలయ ప్రాంగణంలో టీ రాము దర్శకత్వంలో బహునిది షూటింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా టీ రాము మాట్లాడుతూ భారతదేశంలో నిధులు నిక్షేపాలు వెలికి తీసే ప్రయత్నంలో బహునిది చిత్రం తోడుపడుతుందని అన్నారు. భారతదేశ పవిత్రతను గొప్పతనాన్ని ఈచిత్రము ద్వారా చెప్పడానికి చిత్రము తీస్తున్నామని ఆయన మీడియాకు తెలిపారు. గాలి చిత్రంలో అమృతారి పాత్రలో నటించిన రోజారాణి ఈ చిత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఇందులో రామ్ ప్రసాద్,అంజలి,జెఎన్ఆర్ నవీన్, శ్రీకాంత్ రామశర్మ, చంద్రన్న, భద్రాచారి అంజలి,కెమెరా ప్రకాష్ కర్నె, బీవి సుబ్బారెడ్డి,చంద్రకళ (చిన్ని) పాల్గొన్నారు.

## శాతవాహన యూజీ (సి బి సి ఎస్) VI & IV సెమిస్టర్ ఫలితాలు విడుదల



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 02 :

కరీంనగర్ జిల్లా శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని ఏప్రిల్ 2026 లో జరిగిన అండర్ గ్రాడ్యుయేట్ యుజి (=19) ఆరో సెమిస్టర్ (రెగ్యులర్ & బ్యాక్‌లాగ్), నాలుగో సెమిస్టర్ (రెగ్యులర్ & బ్యాక్‌లాగ్), రెండో సెమిస్టర్ (బ్యాక్‌లాగ్) పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్, ఓ ఎస్ డి టు వి సి డా. హరికాంత్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ తో పాటు అదనపు పరీక్షల నియంత్రణాధికార్లు డా.శ్రీవాణి, డా. రమాకాంత్, డీన్, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డాక్టర్ జాఫర్ తో విడుదల చేశారు.పరీక్షా ఫలితాలు:ఆరో సెమిస్టర్ ఫలితాలు:ఆరో సెమిస్టర్ పరీక్షలకు బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ కోర్సుల నుండి మొత్తం 9,361 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 4,721మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 50 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఉత్తీర్ణులైన వారిలో అత్యధికంగా 2,135మంది విద్యార్థులు డిస్టింక్షన్ సాధించగా, 2,580 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యారు. అలాగే 6 గురు విద్యార్థులు సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు.కోర్సుల వారీగా బీబీఏ అత్యధికంగా 65 శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత బీఏ, బీకాం కోర్సులు 51 శాతం ఉత్తీర్ణతతో, బీఎస్సీ కోర్సు 48 శాతం ఉత్తీర్ణతతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి.నాలుగో సెమిస్టర్ ఫలితాలు నాలుగో సెమిస్టర్ పరీక్షలకు మొత్తం 7,902 మంది విద్యార్థులు హాజరవగా, 3,536 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మరో 4,352 మంది విద్యార్థులు తదుపరి సెమిస్టర్‌కు ప్రమోట్ అయ్యారు. కేవలం 14 మంది విద్యార్థులు మాత్రమే నాట్-ప్రమోటెడ్‌గా నిలిచారు. ఈ సెమిస్టర్ ఓవరాల్ ఉత్తీర్ణత 45 శాతంగా నమోదైంది.నాలుగో సెమిస్టర్‌లో కూడా బీబీఏ కోర్సు 58 శాతం ఉత్తీర్ణతతో ముందంజలో ఉంది. బీఏ 53 శాతం, బీకాం 45 శాతం, బీఎస్సీ 42 శాతం ఉత్తీర్ణత సాధించాయి. రీవాల్యుయేషన్ & రీకౌంటింగ్ ముఖ్యమైన తేదీలు:ఫలితాల అనంతరం రీవాల్యుయేషన్ లేదా రీకౌంటింగ్, జవాబు పత్రాల నకలు (జెరాక్స్ కాపీ) పొందాలనుకునే విద్యార్థుల కోసం ఈ క్రింది గడువులు ప్రకటించారు: 1. రీవాల్యుయేషన్ రీకౌంటింగ్: అర్హులైన విద్యార్థులు తమ సంబంధిత కాలేజీల ద్వారా ఆన్‌లైన్ విధానంలో 12.07.2026 లోగా లేదా ఆ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. 2. జవాబు పత్రాల జెరాక్స్ కాపీలు: ఫలితాలు విడుదలైన ఒక నెల లోపు జవాబు పత్రాల జెరాక్స్ కాపీల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి చివరి తేదీ 15.07.2026.విద్యార్థులు ఫలితాలను మార్కుల వివరాలను శాతవాహన విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.satavahana.ac.in లో చూసుకోవచ్చునని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ తెలిపారు.

## గద్వాల ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో నే పండ్లు కూరగాయల విక్రయాలను చేపట్టాలి



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 02)

గద్వాల పట్టణంలో రోడ్లపై వ్యాపారాలు నిర్వహించే స్ట్రీట్ వెండర్లకు, కూరగాయలు, పండ్లు విక్రయించే వ్యాపారులకు గద్వాల మున్సిపల్ చైర్పర్సన్ భర్త తుమ్మల జయలక్ష్మి నరసింహ యాదవ్, మున్సిపల్ కమిషనర్, సిబ్బంది కలిసి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో, అందరూ ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్లో అందుబాటులో ఉన్న దుకాణాలను వినియోగించుకొని అక్కడే కూరగాయలు, పండ్లు విక్రయించాలని ప్రతి వ్యాపారిని వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించే చర్యలపై కూడా అవగాహన కల్పించారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించి,120 మైక్రాన్లు లేదా అంతకంటే ఎక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ బ్యాగులను మాత్రమే విక్రయించాలని ప్లాస్టిక్ విక్రయించే ప్రతి దుకాణాన్ని సందర్శించి పలుమార్లు సూచనలు చేశారు. గద్వాల పట్టణంలోని రతశాల ముందు ఉన్న షాప్స్ అక్రమంగా ఉంచి వ్యాపార కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున, షాప్స్ ను తొలగించవలసిందిగా తెలియజేశారు. ప్రజలు, వ్యాపారులు మున్సిపాలిటీ సూచనలను పాటించి పరిశుభ్రమైన, ట్రాఫిక్ రహిత గద్వాల పట్టణ నిర్మాణానికి సహకరించాలని మున్సిపల్ చైర్పర్సన్ భర్త, కమిషనర్, అధికారులు వ్యాపారులకు సూచించారు

## కర్నాల శంకర్ హఠాత్ మరణం కళారంగానికి తీరని లోటు

**కవి గాయకుడు కర్నాల శంకర్ కు కన్నీటి వీడ్కోలు.**

**గడిపె మల్లేశ్ టివి రెడియో జానపద గాయకులు**

**హుస్నాబాద్ కళాకారుల సంతాపం**

చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే,జూలై 02

పాటలంటే మక్కువతో చిన్న వయసు నుంచే పాటలు రాయడం వాటిని సెలుల్లో సెలకల్లో పాడుతు వాగు ఇసుకలో బొమ్మలు గీస్తు సాగిన కర్నాల శంకర్ పాటల ప్రయాణం జిల్లా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందరని టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ అన్నారు. బుధవారం నాడు ఛాతిలో నొప్పి రావడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా మరణించారని శంకర్ కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం నాడు తన స్వగ్రామమైన కోహెడ మండలం నకిరేకొమ్ముల గ్రామంలో శంకర్ భౌతిక కాయాన్ని సందర్శించిన టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అభ్యుదయ కవి గాయకులు కర్నాల శంకర్ హఠాత్ మరణం కళారంగాని అత్యంత తీరని లోటని వారి శవయాత్రలో పాల్గొని గడిపె మల్లేశ్,వెల్లుల శ్రీనివాస్ పాడేను మెసి కర్నాల శంకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గడిపె మల్లేశ్ కోరారు. శంకర్ మరణం పట్ల హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కవులు కళాకారులు అభుదయ వాదులు వరుకోలు కళా చందర్,గజ్జెల కనకయ్య, వేముగంటి స్వామి,పిట్టల తిరుపతి, వద్దేపల్లి మల్లేశం,సన్నే అజయ్ కుమార్,పార్నంది రవిందర్,బత్తుల చంద్రమౌళి,గడిపె రవిందర్,వెరే కనక చంద్ర,వొద్దిరాల బాలయ్య,గడిపె చిన్న బాబు, తిప్పర్తి శ్రీనివాసులు, డాక్టర్ తైదల అంజయ్య,బొయిని సంపత్,కొడముంజ రవిందం ,బొనగిరి శ్రీకాంత్,కస్తోజు సంజీవాచారి, గొల్లపల్లి వినోద్,గద్దల సంపత్,వలువోజు పద్మనాభం,మంద రవి,డాక్టర్ పొన్నాల బాలయ్య వేముగంటి శ్రీనివాస్,చిట్టి దేవేందర్ రెడ్డి, వలువోజు జగదీశ్వరా చారి,నారోజు చంద్రమౌళి,సిరిగిరి సాయన్న, నాథముని రామారావు,ఎ సేకల వీరన్న యాదవ్,కత్తి ద్రాక్షాయణి,సిరిగిరి ఎల్లవ్వ



,చిగర్ల లక్ష్మి,జక్కి మంజుల,బైరి మమత ఏనుగుల తార, వేముగంటి చక్రధర్,పిట్టల మధు,ఎర్రమ రాజు దేవరాజు,సిరిగిరి రామస్వామి బస్వపత్రి లక్ష్మయ్య, దుద్దేల సమ్మయ్య, వెల్పుల శ్రీనివాస్, తూర్పాటి మహేందం ,చెంచెల తిరుపతి,బత్తుల బాబు,సిరిగిరి చంద్రయ్య,గడ్డం రామస్వామి, సిరిగిరి వెంకటేష్, గడ్డం బాలయ్య,వేముల వీరాస్వామి,ఎలిగేటి దేవదాసు,గడ్డం కనకయ్య,రేవోజు సంపత్ లు తదితరులు అభ్యుదయ కవి గాయకులు కర్నాల శంకర్ మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

## ఖానాపురం గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

**గ్రామపంచాయతీ నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం**

**- కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ దాసరి రమేష్**



వరంగల్ జిల్లా బ్యూరో జూలై 2, మీడియా టుడే.

ఖానాపురం మండలం గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలోని తోట జగన్నాథం ఇంటి నుంచి రాములు ఇంటి వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధే లక్ష్యంగా గ్రామపంచాయతీ నిధులను ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు రహదారి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత వర్షాకాలంలో బురద, నీరు నిల్వ ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ హరిబాబు, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, మాజీ సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్, పాలకవర్గ సభ్యులు శాఖమూరి ముకేష్, మహమ్మద్ అజహర్, చలిగంటి మల్లికార్జున్, కందుల రమాదేవి, గుండ్లపల్లి మంజుల, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ముసుగులు తొలగింపుపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం

**రసమయి చర్య సిగ్గు చేటు- చర్యకు కాంగ్రెస్ డిమాండ్**

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 02 :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తొలగించినందుకు నిరసనగా గురువారం కాంగ్రెస్ పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగింపునకు బాధ్యుడైన రసమయితోపాటు ఆతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొరిమి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్ఎండీ సీఐ రమేశ్ కు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన మహనీయుల విగ్రహాలకు ఆర్టీసీ యాజమాన్యం నుంచి ఎలాంటి అనుమతులు లేనందున ఆ విగ్రహాలను ఆవిష్కరించకుండా ముసుగులు వేసి ఉంచారు. అయితే రసమయి బాలకిషన్ తన అనుయాయులు, ఆ పార్టీ నాయకులతో కలిసి విగ్రహాలకు వేసిన ముసుగులను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముసుగులు తొలగించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఇది ముమ్మాటికీ నిబంధనల ఉల్లంఘనేనని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహనీయుల విగ్రహాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం సరికాదని, మాజీ ఎమ్మెల్యే అయినంత మాత్రాన చట్టాన్ని చేతిలోకి తీసుకుంటారా?" అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ప్రశ్నించారు. మహనీయుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించిన రసమయి బాలకిషన్‌పై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తాం" అని నాయకులు హెచ్చరించారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ ఆందోళనతో బస్ స్టాండ్ పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త నెలకొంది. అనంతరం పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరిమి అరుణ్ కుమార్ మాట్లాడుతూ దళితులను మోసం చేసిన రసమయి బాలకిషన్ దొంగచాటుగా మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల తీర్పులకు గురైన రాజకీయ నిరుద్యోగిగా మిగిలిన బాలకిషన్ ఇప్పుడు విగ్రహాల పేరిట రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మహనీయుల విగ్రహాలకు ఈ పరిస్థితి రావడానికి రసమయి కారణమని, గత బీఆర్ఎస్ హయాంలో ఆర్టీసీ అనుమతి పొందకుండానే విగ్రహాలు పెట్టినప్పుడు అనుమతి పొందాలనే సోయి ఎందుకు లేకుండా పోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అనుమతి పొందకపోవడం రసమయి వైఫల్యం కాదా అని సూటిగా ప్రశ్నించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోటి రూపాయల సుడా నిధులతో మహనీయుల విగ్రహ స్థలంలో సుందరీకరణ పనులు చేపట్టి త్వరలో కనీవినీ ఎరుగని రీతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రాం విగ్రహాలను ఆవిష్కరించే సన్నాహాల్లో ఉండగా,



దొంగచాటుగా వచ్చి రసమయి ముసుగులు తొలగించారని అరుణ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇది రాజకీయ అక్కసుతోనే రసమయి ఈ చర్యకు పాల్పడినట్టు ఆయన చెప్పారు. ఈ మహనీయుల ప్రతిష్ఠను, గౌరవాన్ని పెంచే రీతిలో విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, దళిత నాయకులు అలువాల కోటి, మాతంగి అనిల్, రెడ్డిగాని రాజు,మామిడి అనిల్ కుమార్, మేడి అంజయ్య, కృష్ణబాబు, ఉప్పులేటి రాజు, కనుకం అశోక్, కనుకం కుమార్, చెన్నబోయిన రవి, పెరుక రవీందర్, అనోద శ్రీనివాస్, వంశీ, నగునూరి శ్రీనివాస్, తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం మండలాల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొద్దు సునీల్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, పెంచాల కిషన్ రావు, మున్నూ ఉపేందర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రాజేశ్వరం,బండారి మహేందర్, పెరుక రవీందర్, రాములు యాదవ్, మీస సత్యనారాయణ,రామకృష్ణ, బొట్ల కిషన్, గొల్లెన కొమురయ్య, తమిశెట్టి రాజేశ్, రమేశ్, చంద్రాకర్, బాపురావు,అజయ్ తోపాటు వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండాలి

కోదాడ, జూలై 2 (మీడియా టుడే)-:

పీఏం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కోదాడలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోదాడ శాఖ మేనేజర్ మరియు బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థినులకు బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యత, పొదుపు అలవాట్లు, డిజిటల్ బ్యాంకింగ్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తర పోటీలో 13 సెక్షన్లలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి. సుశీలాబాయి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండటం నేటి అవసరమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించీన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్

**మీడియా టుడే, జూలై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి భాస్కర్ గురువారం రోజు హైదరాబాద్ కర్మన్ ఘాట్ శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్లో జరిగిన నాగినేనిపల్లి వాస్తవ్యులు కొండోజు లక్ష్మీ - ప్రభుచారి కుమారుడు వెంకటేష్ చారి - దీప్తిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రశాంత వాతావరణం లో శాతవాహన పి జి పరీక్షలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
**మీడియా టుడే , జూలై 02 :**



కరీంనగర్ శాతవాహన పరిధిలో అన్ని పి జి పరీక్షలు జూన్ 30 నుండి జులై 13 వరకు జరుగనున్నాయి.ప్రస్తుతము పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విధులలో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పారదర్శికంగా నిర్వహించేందుకు జాగ్రత్తలు తీసుకున్నామని డా. సురేష్ కుమార్ తెలిపారు.సి డి సి డీన్ డా. జాఫర్, అదనపు పరీక్షల నియంత్రణధికారి డా. శ్రీవాణి పి జి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు.

## సంతలో పశువుల సంచారం

**- కాలనీవాసులకు తప్పని ఇబ్బందులు**

**- స్పందించని అధికారులు, యజమానులపై ఆగ్రహం.**

**మణుగూర,జులై 2(మీడియా టుడే):**



పీవీ కాలనీలో విచ్చలవిడిగా పశువులు సంచరిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంత రోజున వందలాది మంది రాకపోకలు సాగించే ప్రాంతంలో పశువులు గుంపులుగా తిరుగుతుండటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది.పశువుల సంచారంపై పలుమార్లు సింగరేణి యాజమాన్యానికి, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల యజమానులు కూడా వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో సమస్య రోజురోజుకు తీవ్రమవుతోందని తెలిపారు.సంతకు వచ్చే ప్రజలు, వాహనదారులు పశువుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికే పలువురు కిందపడిన ఘటనలతో పాటు ఇటీవల పశువుల పోట్లాటలో ఓ వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయిన సంఘటన జరిగినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, స్థానిక పంచాయతీ అధికారులు సమన్వయంతో పశువులను గోశాలలకు తరలించి, యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఘాతంతో ఆవులు మృతి



**మందమర్రి రూరల్, జులై 02, మీడియా టుడే.**

మండలంలోని సారంగపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ ఘాతంతో ఆవులు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. సారంగపల్లి గ్రామపంచాయతీలా మంగళవారం సాయంత్రం సమయంలో మూడు ఆవులు అగ్రికల్చర్ మోటార్ సర్వీస్ వైరు తెగి ఫెన్సింగ్ పై పడటంతో అటుగా వెళ్లిన మూడు ఆవులు విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే చనిపోయాయి. ఈ ఆవులు సారంగపల్లి గ్రామంలో ఉన్న పెంట రమేష్,ఎండి నైముద్దీన్,పెద్దపల్లి సత్తన్న విగా తెలుస్తున్నది. చనిపోయిన ఆవులకు మొత్తం విలువ సుమారు 1,50,000 వరకు ఉంటుందని చెప్తున్నారు. అధికారులు ఎలాగైనా మమ్మల్ని ఆదుకుని మాకు న్యాయం చేయాలని బాధితులు అధికారులను వేడుకుంటున్నారు.

## డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన సదస్సు

**జగిత్యాల మీడియా టుడే- జూలై 2**






జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,

అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పి. చేతన్ నితిన్ ఐపీఎస్ మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కే.పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు ఈరోజు జగిత్యాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో పాఠశాల విద్యార్థులను రవాణా చేసే ఆటో రిక్షా మరియు టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఆటో మరియు టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కరుణాకర్ గారు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా నిబంధనలు మరియు పాఠశాల విద్యార్థుల సురక్షిత రవాణాపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాల్లో అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని, పిల్లలను ఫుట్‌బోర్డు, వాహనం తలుపు వద్ద లేదా వాహనం వెలుపల కూర్చోనివ్వరాదని, పిల్లలు సురక్షితంగా కూర్చున్న తర్వాతే వాహనాన్ని నడపాలని సూచించారు.అదేవిధంగా నిర్ణీత వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, విద్యార్థులను సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఎక్కించడం మరియు దించడం, వాహనాల బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్ తదితరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్ వంటి అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ సంకేతాలు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో, పాఠశాలల పరిసరాల్లో మరియు రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచిస్తూ, పాఠశాల విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రతి డ్రైవర్ యొక్క తొలి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై బి.మల్లేష్ , ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆటో రిక్షా మరియు టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు

# ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దేవులపల్లి విజయ్ కుమార్

**మండల ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం - నా అదృష్టంగా భావిస్తున్నా..**



**ఏటూరునాగారం, జులై2(మీడియా టుడే):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా శంకరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దేవులపల్లి విజయకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, గ్రామ ప్రజలు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన దేవులపల్లి విజయకుమార్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు.స్థానిక సర్పంచ్‌గా ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవా దృక్పథం,నిజాయితీ,పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి జిల్లా నాయకత్వానికి,మండల నాయకులకు ,కార్యకర్తలకు మరియు తనను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు."పార్టీ బలోపేతమే నా లక్ష్యం. కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతాను. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.దేవులపల్లి విజయ్ కుమార్ ఎన్నికతో మండల కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొన్నదని, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు అండగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్

**- 90 మంది విద్యార్థులకు విద్యా కిట్ల పంపిణీ - దాతల సేవలు చిరస్మరణీయం**

**- హెచ్ఎం మహమ్మద్ ఇలియాస్**

**చేవెళ్ల జూలై 02 (మీడియా టుడే)**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చదువులో ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులకు కిట్‌లో నోటు పుస్తకాలు, జ్యామెట్రీ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, టిఫిన్ బాక్స్, వాటర్ బాటిల్, గొడుగు తదితర మొత్తం 14 రకాల వస్తువులను అందించారు. 8, 9, 10వ తరగతులకు చెందిన 65 మంది విద్యార్థులతో పాటు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న సుమారు 20 మంది విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉందని, వారు మట్టిలోని మాణిక్యాలని కొనియాడారు.కార్యదర్శి వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ దాతల సేవలు చిరస్మరణీయమని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతికి రోటరీ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. గత విద్యా సంవత్సరంలోనూ అందించిన సహాయాన్ని ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రతినిధులు పాఠశాలలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. వాటి పునర్నిర్మాణానికి అవసరమైన అంచనా వివరాలను పంపించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. దాతల సహకారంతో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మరుగుదొడ్ల పునర్నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు



బాలామణి, సువర్ణ, రోటరీ క్లబ్ సర్వీస్ డైరెక్టర్ అభిషేక్ రెడ్డి, పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ నాగరాజు, సభ్యులు డాక్టర్ రామరాజు, దేవేందర్ రెడ్డి, భానుప్రకాశ్, హనుమంత్ రెడ్డి, సుభాష్‌తో పాటు ఉపాధ్యాయులు మహమ్మద్ అక్బర్, కృష్ణప్రకాశ్ రెడ్డి, రాఘవేందర్, ప్రవీణ్, చాముండేశ్వరి, నర్మదా, ప్రసన్నలక్ష్మి, వల్లి కుమారి, వెంకటేశం, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రుణాల లక్ష్యం చేరాలి.. ఉపాధికి చేయుతనివ్వాలి

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని ఏర్పాటు కావాలి**

**వ్యవసాయం, విద్య, పరిశ్రమల ఏర్పాటు, గృహ నిర్మాణ లక్ష్యం చేరుకోవాలి**

**అసంఘటిత రంగాలవారికి ప్రభుత్వ బీమాలో నమోదు తప్పనిసరిగా చేయించాలి**

**అన్ని రెవెన్యూ గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు అందించాలి**

**డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**డీ.సీ.సీ, డీ.ఎల్.ఆర్.సీ సమావేశం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే, జూలై 02:**

జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని, ఉపాధి రంగానికి చేయుతను ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ఆర్ సీ)బ్యాంకర్ల సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ,పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి, శ్రీ నిధి, అమలు, పురోగతి, వివిధ రంగాల అసంఘటిత కార్మికులకు బీమాపై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేశారు.2026- 27 వ్యవసాయ, అనుబంధ రంగాల రుణ లక్ష్యం రూ. 3262 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. 618 కోట్లు, విద్యా, గృహ, ఇతర రంగాలకు కలిపి రూ.148 కోట్లు ఆయా రంగాలకు కలిపి మొత్తం రూ.4029 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి రుణాలు 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. ఆర్ సేథీ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ, డ్రైవింగ్, మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి అయిన వారు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని ఆదేశించారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ సేవలు..జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావాలని సూచించారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ సేవలు విస్తృతంగా అందించాలని ఆదేశించారు.

**పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై భీమా అందించాలి**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, వస్త్ర పరిశ్రమ, అనుబంధ రంగాల కార్మికులు, మత్స్య ఇతర అసంఘటిత రంగ కార్మికులకు అతి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న భీమా సదుపాయం కల్పించాలని ఆదేశించారు. పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై భీమా అందించాలని సూచించారు. బ్యాంక్ లలో అందించే సేవలపై వినియోగదారులకు కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. 1930 / 1945 టోల్ ఫ్రీ నంబర్ పై వివరించాలని పేర్కొన్నారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి**

జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ గరిమ





అగ్రవాల్ తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఉందని, మరో రెండు యూనిట్లు ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పిలుపు నిచ్చారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, మత్స్య శాఖ ఇతర శాఖలు నాబార్డ్ వద్ద అందుబాటులో ఉన్న ఉపాధి, శిక్షణ సంబంధిత పథకాలు సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటు కు రుణాలు బ్యాంకర్లు లక్ష్యం మేరకు ఇవ్వాలని సూచించారు. జిల్లా ఆర్థిక వృద్ధికి, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాల కల్పనకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమావేశంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం గోరేఖర్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్, లీడ్ బ్యాంక్ రీజినల్ హెడ్ నటరాజ్, ఎస్ బీ ఐ ఆర్ ఎం పద్మజ, టీ జీ బీ ఆర్ ఎం రాజా నరేంద్ర, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విస్తృతంగా తనిఖీలు



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి**
**మీడియా టుడే జూలై 2:**

జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో గురువారం?అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, పీఏసీఎస్ కేంద్రం, ఆర్డీఓ కార్యాలయాల తనిఖీలు నిర్వహించారు .?గర్భిణులు, చిన్నారుల పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని జిల్లా కలెక్టర్‌రాహుల్ శర్మ కాటారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలను, విద్యా సంస్థలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, సంక్షేమ పథకాల అమలు, రైతులకు అందుతున్న సేవలు,రెవెన్యూ వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.?అంగన్వాడి కేంద్రంలో బాలామృతం పంపిణీ చేశారు.అలాగేకాటారం మండలం అంకుశాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్యం,పోషణ, విద్యా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలకేంద్రంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. బాలింతలకు, చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లను పంపిణీ చేశారు .గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.? పాఠశాలలోమధ్యాహ్న భోజనం పరిశీలించారుఅనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన,పరిశుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టం చేశారు.విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పి ఏ ఏ ఎస్ ఎస్ లో ?రైతులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు.1తదుపరి కాటారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, యూరియా బుకింగ్ వివరాలు, ఎరువుల నిల్వలు, స్టాక్ నిర్వహణపై వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి యూరియా బుకింగ్ ప్రక్రియ సక్రమంగా సాగుతోందా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశమైన కలెక్టర్ కాటారం సబ్ డివిజన్ పరిధిలోని బల్క్ ల్యాండ్ సమస్యలు, సాదా బైనామా, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.?ఈ పర్యటనలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ రవీందర్, వ్యవసాయ అధికారి బాబురావు, మహిళా, శిశు సంక్షేమ అధికారి మల్లేశ్వరి, సీడీపీఓ రాధిక, తహసీల్దార్ నాగరాజ్, ఎంపీడీవో బాబు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సహ విద్యార్థిని కుటుంబానికి అండగా స్నేహితులు

ఇబ్రహీంపట్నం,జూలై2(మీడియా టుడే)



ఆపత్కాలంలో తమ సహ విద్యార్థిని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు పలువురికి ఆదర్శంగా నిలిచారు. చింతుల్ల అనుబంధ గ్రామం బాషమోనిగూడకు చెందిన అంతారం రాజిరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కన్నుమూశారు. రాజిరెడ్డి ఆరోగ్యం మెరుగుపడడం కోసం ఆయన కుటుంబ సభ్యులు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు చేశారు. చికిత్స పొందుతూ ఆయన పదిహేను రోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న రాజిరెడ్డి భార్య మమత స్నేహితులు రాజిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చింతుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 - 06 విద్యా సంవత్సరంలో తమతో కలిసి చదువుకున్న మమత కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని నిర్ణయించారు. తక్షణమే 50 వేల రూపాయలు మమతకు అందజేసి ఆమెకు ధైర్యం చెప్పారు. పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న మమత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు చెప్పారు. ఆపద సమయంలో నాటి సహ విద్యార్థిని కుటుంబానికి అండగా నిలబడిన నేటి యువకులను గ్రామస్థులు అభినందించారు.

# రబీ యాసంగి 2022--23 టెండర్ ధాన్యానికి సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి- జిల్లా అధికారులు

మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 2




మెదక్ జిల్లాలో ఈరోజు రబీ యాసంగి 2022--23 సీజన్‌కు సంబంధించిన టెండర్ ధాన్యం అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ , జిల్లా పౌర సరఫరాల అధికారి , జిల్లా మేనేజర్, స్టేట్ విజిలెన్స్ డీఎస్పీ పాల్గొన్నారు. అలాగే జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రైస్ మిల్లర్లు మరియు సంబంధిత జిల్లా అధికారులు హాజరయ్యారు.సమావేశంలో రబీ యాసంగి 2022--23 సీజన్‌కు సంబంధించిన టెండర్ ధాన్యం పెండింగ్ అంశాలు, బకాయిల వసూళ్లు మరియు తదుపరి చర్యలపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ, సంబంధిత రైస్ మిల్లర్లు ఎవరైనా ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు ఉంటే వాటిని ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తిగా చెల్లించాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన లేదా ప్రభుత్వ ఆదేశాలను పాటించని రైస్ మిల్లర్లపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.

# పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీ బాయ్స్, గర్ల్స్‌కు ఉపాధి అవకాశం

## ఆకర్షణీయమైన వేతనంతో వెంటనే నియామకాలు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 02)



జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలోని పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు బాయ్స్, గర్ల్స్ కు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెట్రోల్ బంక్ సిబ్బందిగా పనిచేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే ఫోన్ నంబర్ 8712670281 సంప్రదించవచ్చు.ఎంపికైన వారికి నెలకు ఆకర్షణీయమైన వేతనం అందించబడుతుంది. క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్‌లో ఎమ్.టి. సెక్షన్ ఆర్.ఐ. వెంకటేష్ నిని సంప్రదించాల్సిందిగా తెలిపారు

# ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమలరెడ్డి

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర జూలై 02



కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమల్ రెడ్డి పరిశీలించారు. గురువారం 287 బూతులో బిఎల్ఓ లతో కలిసి ఇంటింటికి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బి ఎల్ ఏ-2ల పాత్ర కీలకమని, మరియు రాజకీయ పార్టీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటర్ల జాబితా కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా పనిచేయాలని కోరారు.ప్రతి ఓటు విలువైనది.. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేద్దాం అని అన్నారు”.ఈ కార్యక్రమంలో కీసర మండల బిజెపి నాయకులు, చేర్యాల మాజీ ఉపసర్పంచ్ బర్లపాటి రమేష్, కాంగ్రెస్ నాయకులు రేగు జంగయ్య, జిపిఓ స్వప్న, వి ఆర్ ఏ కోల రమేష్ యాదవ్, బి ఎల్ వో లు భాగ్యలక్ష్మి, అనురాధ, భాగ్యమ్మ, బిజెపి నాయకులు బర్లపాటి వెంకటేష్, బి ఎల్ ఏలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి

## టి ఎస్ యుటిఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య

మీడియా టుడే,జులై 02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో వుండే ప్రభుత్వ బడులను మూసి వేసే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని పి ఆర్ సి 53% ఫిటిమెంట్ తో వెంటనే ప్రకటించాలని పెండింగ్ డి ఏ లను ప్రకటించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని సి యం బ్రేక్ ఫాస్ట్ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ప్రీ ప్రైమరీ టీచర్ ఆయాలను వెంటనే నియమిస్తూ నర్సరీ, ఎల్ కె జి తరగతులను ప్రవేశ పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్,మండల అధ్యక్షులు ఎలిమినేటి సోమయ్య,కార్యదర్శి దొడ్డి రవి, స్టడీ సర్కిల్ కన్వీనర్ పులిపాటి మురళి,సీనియర్ నాయకులు దడిపల్లి వెంకన్న,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జాడి రాంబాబు

**నూతనంగా నియమితులైన జాడి రాంబాబుకి అభినందనలు తెలిపిన తోటి కాంగ్రెస్ నాయకులు**

**పార్టీకి ప్రజా సంక్షేమానికి పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలనీ శాలువతో సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు.**

**నాపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు**

**కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జాడి రాంబాబు**



ములుగు జిల్లా కన్నాయిగూడెం,జులై02 (మీడియా టుడే):

ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జిగా కొనసాగుతుంది. కన్నాయిగూడెం మండలానికి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా జాడి రాంబాబుని నియమించారు కాంగ్రెస్ పార్టీ గురువారం ఉత్వర్వులు జారీ చేసి కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన జాడి రాంబాబుని శాలువతో సన్మానించి అభినందనందిచారు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా విధేయుడిగా సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన నాయకుడు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు.బుట్టాయిగూడెం సర్పంచ్‌గా ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో గెలుపొందారు గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవా దృక్పథం,నిజాయితీ,పార్టీ పట్ల అంకితభావాన్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది.ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాంబాబు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి జిల్లా నాయకత్వానికి,మండల నాయకులకు ,కార్యకర్తలకు మరియు తనను ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.“పార్టీ బలోపేతమే నా లక్ష్యం. కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు సాగుతాను. మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రజలకు సేవ చేసే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న ఎండీ,అప్సర్ పాషా,మండల అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు,జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు,యూత్ నాయకులు,బీసీ సెల్,ఎస్సి సెల్,ఎస్టీ సెల్,మైనారిటీ సెల్,మండల జిల్లా నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, సోషల్ మీడియా వారియర్స్,తదితరులు పాల్గొన్నారు

# మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఆర్మూర్ నుంచి పోటీ చేయాలి

## -ఇరవత్రి అనిల్ కి ఇదే చివరి హెచ్చరిక - -రాజకీయం కాదు అభివృద్ధిలో చూపియ్యాలి




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 2 :** మీడియా సమావేశంలో పైడి రాకేష్ రెడ్డి ఆగ్రహం జిల్లాలో స్నేహపూర్వక రాజకీయం చేయాలని ఉద్దేశంతో అన్ని పార్టీల నాయకులతో మంచి సంబంధాలు కొనసాగించాలని ఉద్దేశంతో రాజకీయం చేయడం జరిగింది కానీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఇరవత్రి అనిల్ వ్యక్తిగత దూషణలు తనకు ఆగ్రహం కల్పించాయని దమ్ముంటే పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో పోటీ చేద్దామని ఎవరు గెలుస్తారో చూసుకొని ఓడిన వారు శాశ్వత రాజకీయ సన్యాసం తీసుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జిల్లా మీడియా సమావేశంలో సవాల్ విసిరారు, జిల్లాలో అభివృద్ధి శూన్యమని కేవలం రాజకీయ పదవుల కోసం మాత్రమే కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారని ఎమ్మెల్సీ పదవి కానీ పిసిసి అధ్యక్షుడు గాని ఎలా వచ్చిందో లాభయింగ్ ఎలా చేశావు ప్రజలందరికీ తెలుసని ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్కసారి కూడా గెలవని మహేష్ కుమార్ గౌడ్ తన గురించి మాట్లాడడం హాస్యాస్పదమని, సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి జిల్లాకు అన్యాయం చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కి అతి త్వరలో ప్రజలు బుద్ధి చెప్తారని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబ్నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు మాత్రమే నిధులు ఇస్తుందని ఎక్కడ కూడా మిగతా జిల్లాలకు నిధులు ఇచ్చిన పాపాన పోలేదు నెలకు ఒకసారి ఢిల్లీకి సూట్ కేసులు మోస్తూ రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ పదవులు కాపాడుకుంటున్నారని ఇప్పటివరకు 210 లేఖలు రాసిన నిధులు మాత్రం మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్నారని దమ్ముంటే జిల్లా అభివృద్ధికి నిధులు తెచ్చి రాజకీయ చతురత చూపాలని, ఇరవత్రి అనిల్ భూమికి మూడు అడుగులు మాత్రమే ఉన్నాడని తనను నరుకుతా అని వ్యక్తిగత దూషణలు చేసిన అనిల్ కి చివరిసారి హెచ్చరిస్తున్న తనపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని దమ్ముంటే ప్రత్యక్ష రాజకీయాల్లో కొట్లాడాలని పోటీ చేయాలనుకుంటే పోటీలో నిలిచి పోరాడాలని ఇలా దిగజారు రాజకీయం చేయడం రాజకీయ విలువలను వ్యక్తుల స్థాయిని తగ్గిస్తుందని ప్రత్యక్ష చర్చకు ఎప్పుడైనా సిద్ధమని దమ్ముంటే రావాలని లేదా దమ్ముంటే రాజీనామా చేసి పోటీలో నిలుస్తానని సెమీఫైనల్ ఎన్నికగా రాబోయే బిజెపి ప్రభుత్వానికి సూచిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూతల శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా ఫ్లోర్ లీడర్ ప్రమోద్, నాగుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లింగరాజుపల్లి గ్రామానికి ప్రైవేట్ స్కూల్ బస్సులు రావద్దు

## సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి

మీడియా టుడే,జులై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:





యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం గురువారం రోజు ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అంటూ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కొందరు విద్యార్థులంతా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో వారు మాట్లాడుతూ మా గ్రామానికి ప్రైవేట్ పాఠశాలల బస్సులు రావద్దని హెచ్చరించారు. ప్రైవేట్‌కు తరలివెళ్తున్న విద్యార్థులను బస్సుల్లోంచి దింపేసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే మంచి విద్య అందిస్తూ మధ్యాహ్నం భోజనం పెడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఏదిగే విధంగా విద్య అందిస్తున్నారు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంజమూరి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ తిమ్మప్ప స్వామి భక్తులకు వసతి గృహ నిర్మాణం కు భూమి పూజలి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 02)



ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు కర్నూలు పట్టణానికి చెందిన సజ్జన్ గాండ్ల గంగప్ప జ్ఞాపకార్థం సజ్జన్ గండ్ల రాజశేఖర్ దంపతులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే వసతిగృహ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జోషి రమేష్ ఆచారి రవి ఆచారి , చంద్రశేఖర రావు వాల్మీకి పూజారులు పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాన్ని చిత్రపటాన్ని దాతలకు అందజేశారు.

# బేగంపేట కిమ్స్,భువనగిరి ఐఎంఏ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

మీడియా టుడే,జులై02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:




జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బేగంపే ట్‌లోని కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్, భువనగిరి ఐఎంఏ ( ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని వివేరా హోటల్లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, భగవంతుడు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మ ప్రసాదిస్తారని ఆయన అన్నారు. వైద్యులు, ప్రజలతో ఆర్థిక సంబందాలు కాకుండా ఆత్మీయ బందాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ప్రతి డాక్టర్, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటారని, కానీ కొందరు ప్రజలు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చేస్తూ, రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ చైతన్య, కోశాధికారి డాక్టర్ కిరణ్, సభ్యులు డాక్టర్ ప్రశాంతి రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి , బేగంపేట కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఎ. నివేదిత సాయిచంద్ర, ప్రసూతిడ గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ అశ్విని దేవరశెట్టి, సీనియర్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ వి. లక్ష్మణ్ బాబు, సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కె. సాయి కృష్ణ, సీనియర్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ కిరణ్ మాచా, కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్ డీజీఎం--బిజినెస్ డెవలప్‌మెంట్ అజయ్ ఠాకూర్, అసిస్టెంట్ మేనేజర్ యశ్వంత్ తదితరులు పాల్గొని అతిథులను ఆహ్వానించి సత్కరించారు. వైద్యుల సేవలను కొనియాడుతూ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా వేగంగా పనిచేయాలి

## - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 2




ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (Special Intensive Revision - SIR) ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ సమయంలో ఓటర్లు పూరించిన అన్ని వివరాలను సమగ్రంగా వెరిఫై చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై తహసీల్దార్లు,సూపర్వైజర్లు, రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని నేటితో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఫారాలను పంపిణీ చేయడంతో పాటు వాటిని సక్రమంగా ఎలా నింపాలో ఓటర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఫారాల పంపిణీ నెమ్మదిగా సాగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమయపాలనతో పని చేయించేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ అయిపోయిన వెంటనే బి ఎల్ వో లు ఇంటింటికీ వెళ్లి ఫారాల సేకరణ ప్రారంభించాలన్నారు. సేకరించే సమయంలో ఓటర్లు నమోదు చేసిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత డాక్యుమెంట్లను తీసుకొని ఎలాంటి తప్పులు లేకుండా ధృవీకరించాలని తెలిపారు. సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాలను భద్రంగా సంరక్షించాలని, డేటా ఆన్లైన్ ఎంట్రీ పనులను కూడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణిస్తున్నందున, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు.సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర ఎన్నికల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు కాపాడుకోవాలి

## డాక్టర్ డికె. స్నిగ్ధ రెడ్డి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 02)



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం పాల్వాయి గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు పాల్వాయి రాముడు అధ్యక్షతన ఓటర్ల జాబిత సమగ్ర సవరణ ప్రక్రియ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.(రా×= )స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ద్వారా చనిపోయిన వారు, ఇల్లు మారిన వారు ,డబల్ ఎంట్రీ ల పేర్లను తొలగించి 18 ఏళ్లు నిండిన అర్హులైన పతి భారతీయుడిని ఓటరు జాబితాలో చేర్పించాలన్నారు.ఈనెల ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమని సూచించారుఅర్హుడైన ఓటర్ పేరు జాబితాలో ఉండేలా బిఎల్ఎలు అప్రమంతంగా పనిచేయాలని అన్నారు నిజమైన ఓటర్లు ఇబ్బంది పడకుండా ప్రజలకు అండగా నిలవాలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వాసురెడ్డి,పసుల రామకృష్ణ, గోకారి ,గంగాదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు


# కారుదిగి హస్తం పార్టీ వైపు ప్రయాణం

**-బీఆర్ఎస్ పార్టీకి షాక్- కాంగ్రెస్‌లోకి భారీ ఎత్తున చేరికలు.**

**- కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్యాం సుందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, శేఖర్ గౌడ్, మధుసూదన్ గౌడ్, పురుషోత్తం రావు తో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు.**

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

**మహబూబ్‌నగర్. జులై 02(మీడియా టుడే):-**
మహబూబ్ నగర్ నగరంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మహబూబ్ నగర్ పాలక పరిధిలోని బోయపల్లి ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు శ్యాం సుందర్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీకి చెందిన శ్యాం సుందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, శేఖర్ గౌడ్, మధుసూదన్ గౌడ్, పురుషోత్తం రావు లతో పాటు కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేవని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే అనేక మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని వారు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం, గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్యాంసుందర్ గౌడ్ పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేస్తామని , క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా




గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, రాములు యాదవ్, మైత్రి యాదయ్య, మున్నూరు రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, కార్పొరేటర్లు పెద్ద గొల్ల నర్సింహులు, తాహేర్, నాయకులు అబ్దుల్ హక్, గోపి నాయక్, జాజి మొగ్గ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ పంటలు పండించడం వలన కలిగే ప్రయోజనాలను

# రైతన్నలకు వివరించాలి: నిర్మల్ కలెక్టర్



నిర్మల్ కలెక్టరేట్ :మీడియా టుడే: జూలై 02, 2026

**రిపోర్టర్ విలాస్**
నిర్మల్ జిల్లాలో లక్ష్యానికి మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.
గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంపుదలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన 1600 ఎకరాలకు మించి ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేలా చొరవ చూపాలన్నారు. ఆ విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు మిగతా పంటలకు, ఆయిల్ పామ్ పంటలు పండిస్తే కలిగే ప్రయోజనాల మధ్య వ్యత్యాసాలను వివరించాలన్నారు. పెట్టుబడి, శ్రమ, సాగునీరు, రాబడి వంటి లాభాలను రైతులకు తెలియజేయాలన్నారు. హార్టికల్చర్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సాగు విస్తీర్ణాన్ని పెంచాలని వివరించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహిస్తుందని అన్నారు. మండలాల వారిగా వ్యవసాయ శాఖ అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు అంజిప్రసాద్, రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి చొరవతో వెల్దండ తెలంగాణ మోడల్ స్కూల్‌కు నూతన రూపు






**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 02**
సీఎస్ఆర్ నిధులతో రూ.30 లక్షల అభివృద్ధి పనులు పూర్తి, రెండో విడతలో రూ.10 లక్షలతో సుందరీకరణకు శ్రీకారం,నేడు యూత్ ఫర్ సేవా సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన ఆర్జెడి యం సోమిరెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు (ఆర్జేడీ) ఎం. సోమిరెడ్డి చేసిన ప్రత్యేక చొరవ ఫలించింది. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నేడు పూర్తిగా కొత్త రూపును సంతరించుకుని ఆదర్శ విద్యాసంస్థగా మారుతోంది. గతంలో వివిధ సమస్యలతో ఉన్న భవనం ప్రస్తుతం ఆకర్షణీయంగా మారడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వెల్దండ తెలంగాణ మోడల్ స్కూల్ లో పనిచేసే పిజిసిఆర్టి కవిత, ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి కలిసి పాఠశాలలోని మౌలిక వసతులను తీర్చేలా విజ్ఞప్తి చేశారు.ఆర్జెడి సోమిరెడ్డికి పూర్తి స్థాయి నివేదికలు అందజేయడంతో తరగతి గదుల్లో వర్షాకాలంలో పైకప్పుల నుంచి నీరు కారడం, గోడలు దెబ్బతినడం, మరుగుదొడ్లలో సరైన సౌకర్యాలు లేకపోవడం, స్వచ్ఛమైన తాగునీటి కొరత, పాడైపోయిన ఫ్లోరింగ్, పరిసరాల నిర్లక్ష్య పరిస్థితి వంటి అనేక సమస్యలను ప్రత్యక్షంగా ఆర్జెడి కి పిజిసిఆర్టి కవిత నివేదించారు.ఈ సమస్యలు విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకంగా మారుతున్నాయని గుర్తించిన ఆయన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు.ఈ సందర్భంగా బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ యూత్ ఫర్ సేవా ప్రతినిధులతో సమావేశమై, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా వెల్దండ మోడల్ స్కూల్‌ను దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని ఆయన కోరగా, సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చారు.
ఆర్జేడీ సూచనల మేరకు మొదటి విడతలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో పాఠశాలలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టారు. భవనానికి పూర్తిస్థాయిలో నాణ్యమైన పెయింటింగ్ చేయడంతో పాటు, వర్షాకాలంలో గదుల్లో నీరు కారే సమస్యను శాశ్వతంగా నివారించేలా పైకప్పులకు ప్రత్యేక మరమ్మతులు చేపట్టారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆధునిక సౌకర్యాలతో మరుగుదొడ్లను పునర్నిర్మించారు. పరిశుభ్రమైన తాగునీటి వసతిని ఏర్పాటు చేయడంతో పాటు, పాడైపోయిన నేలను తొలగించి ఆధునిక ఫ్లోరింగ్ వేశారు. దీంతో పాఠశాల భవనం పూర్తిగా కొత్త కళను సంతరించుకుని విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని అందిస్తోంది.బుధవారం పాఠశాలను సందర్శించిన యూత్ ఫర్ సేవా ప్రతినిధులు బెంగళూరుకు చెందిన ఆశికా, హైదరాబాద్ కు చెందిన అరవింద్, ప్రిన్సిపల్ శ్రీధర్ ల తో కలిసి ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమై ఇప్పటివరకు పూర్తయిన పనులు, వాటి నాణ్యత, విద్యార్థులకు అందుతున్న ప్రయోజనాలపై సమీక్ష నిర్వహించారు. పనుల అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ఉండాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆయన తెలిపారు.అదేవిధంగా రెండో విడతలో మరో రూ.10 లక్షల సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు బ్యాగులు, షూ పంపిణీతోపాటు పాఠశాల సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. పాఠశాల ప్రహరీ గోడలు, భవనం గోడలపై విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞానాసక్తిని పెంపొందించే విద్యా సంబంధిత చిత్రలేఖనాలు, శాస్త్రవేత్తలు, జాతీయ నాయకులు, ప్రకృతి దృశ్యాలు, నైతిక విలువలను ప్రతిబింబించే చిత్రాలతో బ్యూటిఫికేషన్ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం పాఠశాల జిల్లా స్థాయిలోనే ఆదర్శ మోడల్ స్కూల్‌గా నిలుస్తుందని ఆర్జెడి సోమిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిలో అధికారుల చొరవతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు భాగస్వాములు కావడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.వెల్దండ తెలంగాణ మోడల్ స్కూల్‌లో జరిగిన ఈ మార్పులను చూసిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేసిన ఆర్జేడీ ఎం. సోమిరెడ్డి, యూత్ ఫర్ సేవా సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రామప్ప అస్తిత్వానికే ముప్పు



**ఓపెన్‌కాస్ట్ బొగ్గుబావిని రద్దు చేయాలి**

**ప్రపంచ వారసత్వ కట్టడానికి పొంచి ఉన్న ప్రమాదం**

**22 గ్రామాల వ్యవసాయం, మత్స్యకారుల ఉపాధిపై నీలినీడలు**

**తక్కువ కాలం వచ్చే బొగ్గుకు శతాబ్దాల చరిత్ర బలి**

**సింగరేణి యాజమాన్యంపై రామప్ప కమిటీ ఆగ్రహం**

**ములుగు జిల్లా వెంకటాపురం మండలం జూలై02(మీడియా టుడే)**
ములుగు జిల్లా రామప్ప యునెస్కో ప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, చారిత్రక రామప్ప చెరువుకు ముప్పుగా పరిణమించిన పీవీ నరసింహారావు ఓపెన్‌కాస్ట్ బొగ్గుబావి ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలని రామప్ప దేవాలయ పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆగిరెడ్డి వెంకటరామ మోహన్‌రావు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఈ ప్రాజెక్టును విరమించుకుంటున్నట్లు ప్రకటించకపోతే, ప్రభావితమయ్యే 22 గ్రామాల ప్రజలతో కలిసి రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

**ఆలయ భద్రతపై ఆందోళన**
ఇసుక పునాదులపై నిర్మితమైన రామప్ప ఆలయం అపూర్వ శిల్పకళా సంపదకు నిలయమని, అలాంటి కట్టడం సమీపంలో భారీ బ్లాస్టింగ్‌లు, భూగర్భ తవ్వకాలు చేపట్టడం అంటే దాని అస్తిత్వాన్ని ప్రమాదంలోకి నెట్టడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2009--10లో ఏర్పడిన ముప్పును అప్పటి ప్రజా ఉద్యమంతో అడ్డుకున్నామని, ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి పునరావృతమవుతోందని ఆయన గుర్తు చేశారు. ఇక మూడు టీఎంసీల సామర్థ్యం ఉన్న రామప్ప చెరువు, భూగర్భ తవ్వకాల వల్ల లీకేజీలకు గురై ఎండిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ చెరువుపైనే సుమారు 30 వేల ఎకరాల సాగుభూములు, వేలాది మంది మత్స్యకారుల జీవనోపాధి ఆధారపడి ఉన్నాయని, దీనికి నష్టం జరిగితే దిగువ ప్రాంతాల నీటి వ్యవస్థలు కుప్పకూలుతాయని స్పష్టం చేశారు. కేవలం 14 నుంచి 18 ఏళ్ల తవ్వకాల కోసం ప్రపంచ వారసత్వ సంపదను బలి ఇవ్వడం సమంజసం కాదని, సింగరేణి అధికారులు శాస్త్రీయ ఆధారాలను ప్రజల ముందుంచాలని, లేనిపక్షంలో ప్రాజెక్టును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మల్టీ జోన్ హారన్ల పై రవాణా శాఖ అధికారుల తనిఖీలు




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 2 :**
ఈఐబి బస్సుల్లో నిషేధిత ఎయిర్ హారన్ మల్టీ టోన్ హారన్‌లపై రవాణా శాఖ కఠిన చర్యలు రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఏ.ఎం.వీ.ఐ రోహిత్ రెడ్డి ఒక ఈఐబి బస్సులో నిషేధిత మల్టీ టోన్ ఎయిర్ హారన్‌ను అమర్చినందుకు మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. నిషేధిత ఎయిర్ హారన్‌లు, మల్టీ టోన్ హారన్‌ల వినియోగం వల్ల తీవ్రమైన శబ్ద కాలుష్యం ఏర్పడి, ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు రోడ్డు భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతుంది. అందువల్ల ఇటువంటి హారన్‌ల వినియోగం చట్టరీత్యా నిషేధించబడింది. ఈ సందర్భంగా అన్ని ఈఐబి బస్సుల యజమానులు, డ్రైవర్లు తమ వాహనాల్లో ఎయిర్ హారన్‌లు, మల్టీ టోన్ హారన్ లు లేదా ఇతర అనధికారిక శబ్ద పరికరాలను ఉపయోగించవద్దని రవాణా శాఖ సూచిస్తోంది. వాహన తయారీ సంస్థ ఆమోదించిన ప్రామాణిక హారన్‌లను మాత్రమే వినియోగించాలి భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిషేధిత హారన్‌లతో నడుస్తున్న వాహనాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని రవాణా శాఖ అధికారుల హెచ్చరించారు.

## ఎన్.ఆర్ ఫ్లెక్స్ అండ్ ప్రింటింగ్ స్టూడియో ను ప్రారంభించిన ప్రముఖ నాయకులు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జులై 2:**
మస్జీద్ బండ డివిజన్ హెచ్ఏఎల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్.ఆర్ ఫ్లెక్స్ అండ్ ప్రింటింగ్ స్టూడియో ను పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన రిబ్బన్ కట్ చేసి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు కార్పొరేటర్ లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ స్టూడియో యజమానికి శుభాకాంక్షలు తెలిపారు.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీయమని, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విజయ్, సత్యనారాయణ, రవీంద్ర చారీ, మెట్టు కళ్యాణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కుంటా డ్రైనేజీనా



**రాయికల్-మీడియా టుడే-జూలై 2:**
రాయికల్ పట్టణంలోని 1వ వార్డులో డ్రైనేజీ మురుగు కుంటను తలపిస్తోంది. ప్రధాన రహదారి సమీపంలో డ్రైనేజీలో చెత్త చేదారం చేరి అధ్వానంగా మారింది. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురుగు పారే పరిస్థితి లేకుండా పోయింది. మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల డ్రైనేజీ మురుగు కుంటగా మారడం వల్ల ప్రజలు అనారోగ్యంగా బారిన పడే ప్రమాదం ఉంది. రోగాల బారిన పడక ముందే అధికారులు స్పందించి డ్రైనేజీలోని చెత్త తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన డికే స్నిగ్ధ రెడ్డి



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 02)**
గద్వాల పట్టణానికి చెందిన శ్యామ్ సుందర్ రావ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బిజెపి సీనియర్ నాయకుడు సంజీవయ్య తండ్రి శ్యామ్ సుందర్ రావు మరణించడం తో ధరూర్ మండల పరిధిలోని మన్నపురం గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా సీనియర్ నాయకులు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, శేఖర్ రెడ్డి, సురేష్,యువరాజ్, ప్రతాప్, రామకృష్ణ,పాండు తదితరులు

## ప్రభుత్వం యువతను అన్ని విధాలుగా సహకరించాలి



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 2 :**
నిజామాబాద్‌లో జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో, టామ్ కమ్ సహకారంతో నిర్వహించిన విదేశీ ఉద్యోగాల భారీ జాబ్ మేళాలో పాల్గొన్న బిజెపి నేత, తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బుస్సాపూర్ శంకర్ యువతకు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం యువతను మరింత ప్రోత్సహిస్తూ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, విదేశీ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి శాఖ అధికారులు, టామ్ కమ్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగార్థులు, ప్రజాప్రతినిధులు పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.